తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 153
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
బుధవారం, 27-12-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889




2 లో

# సింగరేణి ఎన్నికలకు అంతా సిద్ధం

తెలంగాణలో సింగరేణి ఎన్నికల కు సర్వం సిద్ధమైంది. 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. 13 కార్మిక సంఘాలు పోటీ పడుతున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో... 39వేల మంది బొగ్గు గని కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 650 మంది ఎన్నికల్లో విధుల్లో పాల్గొంటుంటే, 460 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ఉంటుంది. సింగరేణి పరిధిలో 24 భూగర్భ, 18 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి.

## ట్రాఫిక్ చలాన్లపై భారీ రాయితీ

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26

డిస్కౌంట్ పై ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోలో పేర్కొన్న వివరాల ప్రకారం.. టూవీలర్స్ పై 80 శాతం, త్రీ వీలర్స్ పై 90 శాతం, కార్లపై ఉన్న చలాన్ల విషయంలో 50 శాతం రాయితీ ప్రకటించారు. ఈ మేరకు రవాణా శాఖ కార్యదర్శి జీవో జారీ చేశారు.ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడడం వల్ల పోలీసులు వేసిన చలాన్లు పేరుకుపోయిన వారికి పోలీసులు ఓ సదావకాశాన్ని ఇచ్చిన సంగతి తెలిసిందే. చలాన్ల చెల్లింపు చేస్తే భారీ డిస్కౌంట్ ఉంటుందని పోలీసులు ప్రకటించారు. దీంతో తమ వాహనాలపై పెండింగ్ లో ఉన్న చలాన్లను కట్టేందుకు జనం ఎగబడడంతో ట్రాఫిక్ చలాన్ల సైట్ కాస్త నిలిచిపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి (డిసెంబర్ 26) నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను రాయితీతో చెల్లించొచ్చని అవకాశం కల్పించింది. కానీ, వాహనదారులు తొలిరోజే చలాన్లు కట్టడానికి ఎగబడడంతో సైట్ పై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగిపోయి క్రాష్ అయింది. దీంతో వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. డిస్కౌంట్ల ద్వారా పెండింగ్ చలాన్ల బకాయిలు క్లియర్ అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా భారీ ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేశారు. అదీకాక వాహనదారులకు జరిమానాల భారం కూడా తగ్గుతుంది. ఈ క్రమంలోనే నేడు ఉదయం నుంచే ట్రాఫిక్ చలాన్లు కట్టేందుకు వాహనదారులు ఈచలాన్ వెబ్ సైట్ ఓపెన్ చేసి.. తమ చలాన్లు క్లియర్ చేసుకొనేందుకు ప్రయత్నించారు. దీంతో ఈ చలాన్ వెబ్సైట్ లో వెహికల్ నెంబర్ ఎంటర్ చేసిన తర్వాత డీటెయిల్స్ చూపించడం లేదు. దీంతో వినియోగదారులు పదే పదే రిఫ్రెష్ చేస్తూ అయోమయానికి మిగతా 2 లో





## ఈ ఏడాది 100 పాకిస్తాన్ డ్రోన్లను ధ్వంసం

◆ బీఎస్ఎఫ్ ఉన్నతాధికారుల వెల్లడి

జయభేరి, న్యూఢిల్లీ డిసెంబర్ 26

భారత్ - పాకిస్తాన్ సరిహద్దుల్లో పాక్కు చెందిన డ్రోన్లను సమర్థవంతంగా నిరోధించగలిగామని బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ఏడాది 100 పాకిస్తాన్ డ్రోన్లను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ డ్రోన్ల ద్వారా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, మందుగుండు సామగ్రిని భారత భూభాగంలోకి అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. భారత భూభాగంలోకి మాదకద్రవ్యాల తరలింపును అరికట్టే ప్రయత్నంలో భాగంగా త్రిముఖ వ్యూహాన్ని రూపొందించామన్నారు.డ్రోన్ల ద్వారా డ్రగ్స్, ఆయుధాలను సులభంగా తరలించొచ్చన్న ఉద్దేశంతోనే స్మగ్లర్లు వీటిని ఎంచుకున్నారని బీఎస్ఎఫ్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఆ డ్రోన్ ద్వారా పంపిన 434 గ్రాముల హెరాయిన్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రోన్ ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారని భారత భద్రతా బలగాలకు పక్కా సమాచారం అందడంతో ఆపరేషన్ చేపట్టి, దాన్ని ధ్వంసం చేశారు.

## దిగొచ్చిన సన్ బర్న్




జయభేరి, హైదరాబాద్:

సన్ బర్న్..! పేరుకు తగ్గట్టే ఇది ఫారెన్ ఫెస్టివల్. పాశ్చాత్య సంస్కృతిని తొందరగా అందిపుచ్చుకునే భారత్లోకి కూడా సన్ బర్న్ ఎంట్రీ ఇచ్చింది. ఈ సన్ బర్న్ షో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద షో. పెద్ద పెద్ద సౌండ్స్ హుషారెత్తించే పాటలకు డ్యాన్స్ చేస్తుంటారు పార్టీ లవర్స్. పూనకాలు వచ్చినట్టు అందరూ ఊగిపోతుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇదో మ్యూజికల్ డ్యాన్స్ ఫెస్టివల్.2007లో గోవాలో ఎంట్రీ ఇచ్చిన సన్ బర్న్ ఈవెంట్కు.. నెమ్మదిగా క్రేజ్ రెట్టింపైంది. టాప్ ఈవెంట్ కావడం.. ఇండియాలో కేవలం గోవాలో మాత్రమే.. అది కూడా ఏడాదికి మూడు రోజులే జరుగుతుండటంతో వేల మంది ఈ ఈవెంట్కి వెళ్లడం స్టార్ట్ చేశారు. ఏటా ఎప్పుడెప్పుడు జరుగుతుందా అని ఆత్రుతగా ఎదురుచూస్తుంటారు పార్టీ లవర్స్. ఈవెంట్లో ఫుడ్, డ్రింక్స్ కూడా వెరీ స్పెషల్. ఫుడ్ అండ్ డ్రింక్ స్టాల్స్తో పాటు షాపింగ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తుండటంతో మిగతా 2 లో

# మోడీ పనితీరుపై ఫుల్ హ్యాపీ

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్26:

రాజకీయ నాయకులకు వచ్చే ఏడాది చాలా కీలకం. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇటీవల సెమీఫైనల్గా భావించిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్లలో బీజేపీ విజయం సాధించింది. దాంతో ఫైనల్ గా భావించే 2024 సార్వత్రిక ఎన్నికల పై బీజేపీ, కాంగ్రెస్ లతో పాటు పలు పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. నరేంద్రమోదీ నేతృత్వంలోని అధికార పక్షం ఎన్డీఏ మరోసారి అధికారం చేపట్టి.. హ్యాట్రిక్ కొడుతుందా, దాదాపు 10 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనపై ప్రజాభిప్రాయాన్ని ఏబీపీ సీ ఓటర్ సేకరించింది. సర్వేలో పాల్గొన్న వారిలో 47 శాతం మంది ప్రధాని మోదీ పనితీరుపై చాలా సంతృప్తిగా ఉన్నారు.



2 లో

4
## రేపు హైదరాబాద్ కు అమిత్ షా

# ప్రభుత్వ భూమికి రెక్కలు





జయభేరి, హైదరాబాద్ :

ప్రభుత్వ భూమిని భూ బకాసురులు మింగేస్తున్నారు. అధికారుల అండదండలతో దళారులు కబ్జా చేస్తూ అమ్మేస్తున్నారు.. ఎన్నిసార్లు అధికారులకు కంప్లైంట్ చేసినా కూడా పట్టించుకోని అధికారులు ముడుపులు ముట్టగానే చోద్యం చూస్తున్నారు.. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని దళారులు కాజేస్తుంటే.. కాపాడాలని కాలనీవాసులు ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన ఏ అధికారులు పట్టించుకోవట్లేదు.. ఇది ఇలాగే జరిగితే మళ్లీ కలెక్టర్, ఎమ్మెల్యే, మంత్రి, సీఎం దగ్గరికి అయిన వెళ్తామని కాలనీవాసులు అంటున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడండి మొర్రో అని కాలనీవాసులు ఎంత మొత్తుకున్నా పట్టించుకునే వాళ్లే లేరు..

ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ కలాన్ కళ్యాణ్ పూరి సీతారామ కాలనీ లో గల 1200 గజాలు(సుమారు 12 కోట్లు) కబ్జా కు గురి అయినది. సీతరామ కాలనీ సర్వేనెంబర్ 789/1. ఈ సర్వే నెంబర్ లో దాదాపుగా 56 ఎకరాలు ఉంటుంది. 15 ఎకరాలు ఇతర కాలనీలకు పోగా.. మిగతా 30 ఎకరాలు గవర్నమెంట్ ల్యాండ్ అలాగే ఉంది. ఈ ల్యాండ్ ను గత 30 సంవత్సరాలుగా రసూల్ ఖాన్ అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులు రాజకీయ నాయకులు అండదండలతో.. అధికారుల సాహాకారంతో ఈ భూమి ని కబ్జా చేస్తూ అమ్ముతున్నారు. సర్వేనెంబర్ 789/1 గల ప్రభుత్వ ల్యాండ్ కి ప్రైవేట్ ల్యాండ్ సర్వేనెంబర్ వేసి రిజిస్టేషన్ చేస్తున్నారు. కొంత కలం కబ్జా ఉండి.. వేరే ఎక్కడిదో ఇంటి నెంబర్, కరెంట్ బిల్ తీసుకొని రెగులర్ అమ్మేస్తారు. అధికారులకు ఎంత చెప్పిన రసూల్ ఖాన్ కుటుంబ సభ్యులు ఇచ్చే ముడుపులకు ఆశపడి మా గోడు పాటించుకోవటం మానేశారు అధికారులు. ఇకనైనా రసూల్ ఖాన్ కుటుంబ సభ్యుల ఆటలకు అడ్డుకట్టలు వేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుకుంటున్నారు సీతారామ కాలనీ వాసులు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## మోడీ పనితీరుపై ఫుల్ హ్యాపీ

రాజకీయ నాయకులకు వచ్చే ఏడాది చాలా కీలకం. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఇటీవల సెమీఫైనల్గా భావించిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్లలో బీజేపీ విజయం సాధించింది. దాంతో ఫైనల్ గా భావించే 2024 సార్వత్రిక ఎన్నికలపై బీజేపీ, కాంగ్రెస్ లతో పాటు పలు పార్టీలు ఫోకస్ చేస్తున్నాయి. నరేంద్రమోదీ నేతృత్వంలోని అధికార పక్షం ఎన్డీఏ మరోసారి అధికారం చేపట్టి.. హ్యాట్రిక్ కొడుతుందా, దాదాపు 10 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనపై ప్రజాభిప్రాయాన్ని ఏబీపీ సీ ఓటర్ సేకరించింది. సర్వేలో పాల్గొన్న వారిలో 47 శాతం మంది ప్రధాని మోదీ పనితీరుపై చాలా సంతృప్తిగా ఉన్నారు. మోదీ పాలనపై 30 శాతం మంది అంత సంతృప్తిగా లేరని.. మరో 21 శాతం మంది అయితే ఏవిధంగానూ మోదీ పాలనతో సంతృప్తిగా లేమని చెప్పారు. 2 శాతం మంది ప్రధాని పాలనపై ఏ అభిప్రాయం లేదన్నారు. అరవింద్ కేజ్రీవాల్ కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలో ఉన్న పంజాబ్లో 39 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 26 శాతం మంది తక్కువ సంతృప్తిగా ఉన్నారని, 25 శాతం మంది సంతృప్తిగా లేరని చెప్పారు. పశ్చిమ బెంగాల్లో 36 శాతం మందికి మోదీ పాలనకు జై కొట్టారు. 37 శాతం మంది పర్లేదని, 34 శాతం మంది పూర్తి అసంతృప్తిగా ఉన్నారు.అత్యధిక పార్లమెంట్ సీట్లున్న యూపీలో 48 శాతం మంది ప్రధాని మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 27 శాతం మంది పర్లేదు అని చెప్పగా.. మిగతా 25 శాతం మంది మోదీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఛత్తీస్గఢ్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఛత్తీస్గఢ్ లో 54 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ పనితీరుపై చాలా సంతృప్తిగా ఉండగా.. 26 శాతం మంది పర్లేదు అన్నారు. మరో 20 శాతం ప్రజలు మోదీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.బిహార్లో నిర్వహించిన సర్వేలో పాల్గొన్న వారిలో 57 శాతం మంది పదేళ్ల మోదీ పాలనకు జై కొట్టారు. 22 శాతం మంది పర్వాలేదని చెప్పగా.. మిగతా 20 శాతం మంది మోదీ పని పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపొంది అధికారం చేపట్టింది. కానీ కర్ణాటకలో 56 శాతం మంది ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నట్లు సర్వేలో తెలిపారు. 25 శాతం మంది ప్రజలు అసంతృప్తి వెల్లగక్కగా, మిగతా 19 శాతం మంది మోదీ పాలన పరవాలేదన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 42 శాతం తెలంగాణ ప్రజలు ప్రధాని మోదీ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారు. మరో 32 శాతం మంది అంచనాలు అందుకోలేకపోయారని చెప్పగా, మిగతా 21 శాతం మంది పదేళ్ల మోదీ పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్ లలో బీజేపీ విజయం సాధించడం తెలిసిందే. రాజస్థాన్లో 56 శాతం మంది ప్రధానిగా మోదీ పాలన బాగుందన్నారు. 25 శాతం మంది మోదీ నిర్ణయాలు పరవాలేవని చెప్పగా.. మిగతా 19 శాతం మంది అసంతృప్తిగా ఉన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో మధ్యప్రదేశ్లో 55 శాతం మంది ప్రధాని మోదీ నిర్ణయాలు, పనితీరును ప్రశంసించారు. 26 శాతం మంది ప్రధాని మోదీ పాలన పరవాలేదని చెప్పగా, మిగతా 19 శాతం మంది పూర్తి అసంతృప్తిగా ఉన్నట్లు సర్వేలో తేలిందిమహారాష్ట్రలో సీ ఓటర్ సర్వేలో పాల్గొన్న వారిలో 44 శాతం మంది ప్రధానిగా నరేంద్ర మోదీ పని పట్ల చాలా సంతృప్తిగా ఉన్నారు. 30 శాతం మంది పరవాలేదని అభిప్రాయపడగా.. మిగతా 25 శాతం మంది మోదీ పాలన బాగోలేదన్నారు.

## సింగరేణి ఎన్నికలకు అంతా సిద్ధం

తెలంగాణలో సింగరేణి ఎన్నికల కు సర్వం సిద్ధమైంది. 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. 13 కార్మిక సంఘాలు పోటీ పడుతున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో... 39వేల మంది బొగ్గు గని కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 650 మంది ఎన్నికల్లో విధుల్లో పాల్గొంటుంటే, 460 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ఉంటుంది. సింగరేణి పరిధిలో 24 భూగర్భ, 18 ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయి. 1998 నుంచి కార్మిక సంఘం ఎన్నికలు జరుగుతున్నాయి. గుర్తింపు సంఘం కాలపరిమితి నాలుగు సంవత్సరాలు. సింగరేణి గుర్తింపు సంఘాల ఎన్నికల్లో 13 యూనియన్లు పోటీ పడుతున్నా, కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ అనుబంధ యూనియన్ల మధ్యే ఉండనుంది. బీఆర్ఎస్ అనుబంధ సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోటీ చేయొద్దని కేసీఆర్ ఆదేశించారు. దీంతో ప్రచారం కూడా ఆశించిన స్థాయిలో చేయలేదు. గుర్తింపు సంఘానికి ముగ్గురు ముఖ్య నేతలు రాజీనామా చేశారు.తెలంగాణ ఉద్యమం సమయంలో సింగరేణిలో టీజీబీకేఎస్ బలపడింది. 2012, 2017 కార్మిక సంఘం ఎన్నికల్లో విజయం సాధించింది. 2017లో ఏకంగా టీజీబీకేఎస్ తొమ్మిది ఏరియాల్లో సత్తా చాటింది. ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మందమర్రి, భూపాలపల్లి ఏరియాల్లోనే గెలుపొందింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో, ఈ ఎన్నికలపై ఆసక్తి పెంచింది. గత ఎన్నికల్లో పోటీ చేయని ఐఎన్టీయూసీ, మెజారిటీ ఏరియాలను గెలుపొందడానికి వ్యూహాలు అమలుచేస్తోంది. 2021 అక్టోబరులో ఎన్నికలు జరగాల్సి ఉన్నా, ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపలేదు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలు జరుగుతున్నాయి. అక్టోబర్ 30న పోలింగ్ జరగాల్సి ఉన్నా, అసెంబ్లీ ఎన్నికల కారణంగా వాయిదా పడింది. ఈనెల 27న పోలింగ్ నిర్వహించాల్సిందేనని హైకోర్టు ఆదేశించడంతో ప్రస్తుతం ఎన్నికలు జగనున్నాయి. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహరిస్తున్నారు. ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు ఉన్నారు. ప్రస్తుతం సింగరేణి ఎన్నికలు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ వరాల జల్లు కురిపించింది. కార్మికులకు ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని ప్రకటించింది. కార్మికుల సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీ వేస్తామని హామీ ఇచ్చింది. కారుణ్య నియామకాలు చేపడతామని, సింగరేణి దినోత్సవాన్ని సెలవుగా ప్రకటిస్తామని హామీ ఇచ్చింది. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, కార్మికుల వైద్యానికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పింది. మహిళా కార్మికులు గని బయటే పని చేసే అవకాశం, కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని వరాలిచ్చింది అధికార కాంగ్రెస్ పార్టీ. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో ఒక్క చోట తప్ప అన్ని చోట్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే విజయం సాధించారు.

## ట్రాఫిక్ చలాన్లపై భారీ రాయితీ

గురవుతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ట్రాఫిక్ పోలీసులకు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.న్యూ ఇయర్ వేళ పోలీసులు వాహనదారులకు ఈ కానుక ఇచ్చినట్లు అయింది. పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల చెల్లింపుపై భారీ డిస్కౌంట్ లో భాగంగా బైక్లు, స్కూటర్లపై 80 శాతం, ఆటోల చలాన్ల విషయంలో 80 శాతం డిస్కౌంట్ ఇచ్చారు. కార్లు, ట్రక్కులు, ఇతర భారీ వాహనాలపై పెండింగ్ చలాన్ల విషయంలో 50 శాతం రాయితీ కల్పించారు. ఆర్టీసీ డ్రైవర్లకు, తోపుడు బండ్ల వారికి 90 శాతం రాయితీని ప్రకటించారు. ట్రాఫిక్ చలాన్ల చెల్లింపులో రాయితీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓకే అనడంతో పోలీస్ అధికారులు ఈ ఆదేశాలు జారీ చేశారు. హనదారులు https://echallan.tspolice.gov.in/publicview/ వెబ్సైట్లో వాహనదారులు ఈ నెల 26 నుంచి జనవరి 10 వరకు ఆన్ లైన్లో పెండింగ్ చలాన్లను రాయితీపై చెల్లించవచ్చని అధికారులు వెల్లడించారు.

# తెలంగాణ ప్రజలు ఒక మంచి నాయకుడిని కోల్పోయారు

- ఇది కేసిఆర్ ఓటమి కాదు తెలంగాణ ప్రజలు ఓడిపోయారు ..
- తినే అన్నంలో మట్టి ఏసుకున్నరు ...
- ఇప్పుడు సుద్దాం రేవంత్ రెడ్డి పాలన ఎలా ఉంటుందో
- ఆరు గ్యారెంటీలను ఎన్ని నెలల్లో నెరవేరుస్తారో....



జయభేరి, హైదరాబాద్ :

దేశ ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్న సంక్షేమాన్ని కాంక్షించే పాలకుడే నిజమైన, నికార్సైన దేశ భక్తుడు. ఆ విధంగా చూస్తే రైతును ప్రాణంగా చూసుకుంటున్న తెలంగాణ రథసారధి కేసీఆర్ నిజమైన దేశభక్తుడు. దేశభక్తి అంటే నిత్యం తప్పుడు ప్రచారాలు చేయడం కాదు. దేశభక్తి అంటే ప్రజల క్షేమాన్ని కాంక్షించడం. వారి మంచి కోసం నిత్యం మథనపడడం. అది కేసీఆర్ లో పుష్కలంగా కనిపిస్తుంది. పాజిటివ్ గా ఆలోచించే వాళ్లకు, సమాజాన్ని ప్రేమించే వాళ్లకు మాత్రమే కేసీఆర్ ఆలోచనలు, ఆయన పథకాలు అర్థమవుతయి. చిల్లర మాటలు మాట్లాడి అదే రాజకీయం అనుకునే వాళ్లకు కేసీఆర్ ఆలోచన, ఆచరణ అర్థమయ్యే అవకాశం లేదు. తెలంగాణ ఏమైపోయినా ఫర్వాలేదు కాని కేసీఆర్ అధికారంలో ఉండొద్దని ఆలోచించే మూర్ఖులు తప్ప తెలంగాణ ప్రజలందరూ సంతోషంగానే ఉన్నరు. ప్రజలందరి సమస్యలను ఒకేసారి పరిష్కరించడం ఏ పాలకుడికీ సాధ్యం కాదు. ఒకప్పుడు తెలంగాణ ఎలా ఉంది ? ఇప్పుడు ఎలా ఉంది ? అనేది నేల మీద నడిచే ప్రతి ఒక్కరికీ తెలుసు. సరైన పాలకుడు లేక నానా కష్టాలు పడుతున్న రాష్ట్రాలు, దేశాలు చాలా ఉన్నయి. తెలంగాణ గురించి విషాన్ని చిమ్మే వాళ్ళ మాటలు పొరపాటున నమ్మితే మళ్ళీ తెలంగాణ మరో 20 ఏళ్ళు వెనక్కిపోతుంది. తెలంగాణ వ్యతిరేకులు ఒక్కటవుతున్నరు. తెలంగాణ ప్రేమికులందరూ ఏకం కాకపోతే నష్టం తెలంగాణ ప్రజలకే...

1996, 2000 మధ్యలో తెలంగాణ నినాదం ఎత్తిన వారిని నక్సలైట్ అని ముద్రించి భూటకపు ఎన్కౌంటర్ లతో వారిని తుది ముట్టిస్తున్న రోజులు గద్దర్ లాంటి వ్యక్తులు చావు అంచుల వరకు వెళ్లి బ్రతికి బట్టకట్టిన రోజులు బెల్లి లాలితను కిరాతకంగా మట్టు పెట్టిన రోజులు అలాంటి సమయంలో తెలంగాణ అనే పదం ఉచ్చరించాలి అంటేనే తెలంగాణ నేతలు భయపడే రోజుల్లో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం పట్ల భూటకపు ఎన్కౌంటర్ ల పట్ల నాడు రవాణా శాఖ మంత్రిగా ఉన్నపుడు గొంతెత్తాడు కేసీఆర్. ఇది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు కు రుచించలేదు. నాడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాణ్ణి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినప్పటికీ చంద్రబాబు అడ్డుపడటం కేసీఆర్ లో మరింత కసిని పెంచింది.. మెల్లగా తెలంగాణ నేతలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో చంద్రబాబు నాయుడు కేసీఆర్ ని మంత్రి వర్గం నుండి తప్పించి డిప్యూటీ స్పీకర్ ని చేశాడు.

ఇది నాడు జరిగిన సంగతి... మీరన్నట్లు మంత్రి పదవి

అయినప్పటికీ తెలంగాణ అంశంలో కేసీఆర్ వెనక్కి తగ్గలేదు ఎంతో మంది మేధావులను కలిశారు. ఆ సమయంలోనే ప్రో జయశంకర్ సార్ కు దగ్గరయ్యారు... రోజులు నెలలు తరబడి చర్చలు జరిపారు మామూలుగా రాజకీయ నాయకులకు దూరంగా ఉండే ప్రో. జయశంకర్ సార్ కేసీఆర్ పట్టుదలను చూసి ఆయనతో కలిసి ప్రయాణించడానికి సిద్ధపడ్డారు.. ఇక కేసీఆర్ చంద్రబాబు నాయుడు మీద నేరుగా అసెంబ్లీ లోనే తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాల పైన గళం ఎత్తాడు... ఆనాడే చంద్రబాబు నాయుడికి చుక్కలు చూపించాడు... ఆత్మగౌరవంతో తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి అనతి కాలంలోనే తెలంగాణ వాదాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో సఫలం అయ్యారు...

మీద కేసీఆర్ కి వ్యామోహమే ఉంటే యుపిఏ హయాంలో క్యాబినేట్ మినిస్టర్ గా ఉన్న కేసీఆర్ తెలంగాణ కోసం రాజీనామా చేసి మళ్ళీ ఉప ఎన్నికలకు పోయేవారే కాదు... ముఖ్యమంత్రి కేసీఆర్ ఆషామాషీ నాయకుడు కాదు.. దశాబ్దాలుగా ఎవరికి సాధ్యం కాని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడు... తెలంగాణ పట్ల పూర్తి నిబద్ధత కలిగిన నాయకుడు కాబట్టే కనీసం మూడు దశాబ్దాల సమయం తీసుకునే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టు మూడేళ్ళ కాలంలోనే పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేశారు... రైతులకు కష్టాలను దూరం చేసి వ్యవసాయాన్ని పండుగ చేశారు.

ఒక ఉద్యమం విజయం సాదించాలంటే ఓపిక కావాలి, వ్యూహం కావాలి, నేర్పు కావాలి, సమస్య తీవ్రతను ప్రజలకు అర్థమయ్యేలా వివరించే చతురత కావాలి, ఎత్తు పల్లాలను అదిరోహించే శక్తి కావాలి ఇవన్నీ ఉన్నప్పుడే లక్ష్యాన్ని చేరగలుగుతారు... ఇవన్నీ ఉన్నవాడే కేసీఆర్ ఒక ఉద్యమం ప్రజల్లోకి వెళ్ళిందంటే దాన్ని ఆపేవాడే ఉండడు. ఆ ప్రజల్లోకి తీసుకెల్లేవాడికోసం తెలంగాణా ఎదురుచూసింది. జయశంకర్ సార్ చెప్పినట్టు కేసీఆర్ మాత్రమే ఈ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించగలడు అని సర్ అన్నడు. ఉద్యమం చల్లారుతుందనుకుంటున్న ప్రతీసారీ రాజీనామాలు, లేదా ఇంకోరూపంలో ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసాడు. గల్లీల అరిస్తే డిల్లీ పీఠం కదిలేలా చేసాడు. యావత్ తెలంగాణా ను ఏకం చేసిండు. ప్రాణ త్యాగానికి సైతం సిద్దపడిండు. డిల్లీలో గడపగడపకు తిరిగి తెలంగాణా తల్లి సంకెళ్ళను తెంపిండు. అలాంటి వ్యక్తి తెలంగాణాను నాశనం చేస్తాడు అనుకోవడం మూర్ఖత్వం తప్ప ఏమవుతుంది.. కొందరు మూర్ఖశిఖామనుల ముఠా రాష్ట్రంల మోపైంది. ఉద్యమ సమయాన ఎమ్మెల్యే సీటు, మంత్రి పదవిపోతే మేం బ్రతకలేమని ఉద్యమాన్ని అణచివేయజూసిర్రు. అన్ని తెలిసిన ఓ మేదావి అమెరికా ఇమానం ఎక్కిదిగంగనే ఇగురం తప్పిండు. మన ఇంటి కూర వద్దని పక్కింటి కూరకు ఆశపడ్డడు.. బాగు చేస్త జనాన్ని ఉద్దరిస్త అని మూర్ఖుల ముఠాను వెంటేసుకిని టెంటేసుకుని ఆడొకన్ని ఆడొకన్ని పట్టుకుని తెలంగాణాను ఆగం పట్టిస్తండు ఆ మేదావి.. సుదీర్ఘ లక్ష్యం పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానం కేసీఆర్ ఎక్కడా రాజీపడలే, తన జీవితమంతా తెలంగాణా కోసమే గడిపిండు. తన ప్రతీ కదలిక తెలంగాణా కోసమే జరిపిండు. ఒక బక్కమనిషి పోరాటం యావత్ ప్రపంచాన్నే తెలంగాణా వైపు చూసేలా చేసింది అలాంటి గొప్ప మనిషి తాను పోరాడి సాదించిన తెలంగాణాను ఆగంపట్టిస్తడా అసలు అలా వాదిస్తున్న ఈ మూర్ఖుల ముఠాకు బుద్ధుందా..!!



...ఆలేటి రమేశ్
9948798982

విమర్శలు ఆయనకు కొత్తకాదు.బహూషా ఈ దేశంలో ఈయనకున్నంత మంది శత్రువులు(రాజకీయంగా) ఎవ్వరికి ఉండకపోవచ్చు. తెల్లారిలేస్తే కేసీఆర్ నే వారి టార్గెట్ .ఐతే ఈ విమర్శ అనేది కొంచెం వివరణాత్మకంగా ఉండాలి కానీ ఈ మూర్ఖుల ముఠా చేసే విమర్శలు అర్థం పర్థం లేనివి. ఒక ఆరోపణ చేస్తరు దాన్ని నిరూపించరు. అడ్డదిడ్డంగా మాట్లాడుతరు.ఒక ముఖ్యమంత్రి గా ఉన్న వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు కొంత విజ్ఞత అవసరం. ఆ విజ్ఞతను కోల్పోయి వికృత చేష్టలతో మూర్ఖులుగా మిగిలిపోతున్నరు. ఎవరో చెప్పేది కాదు కేసీఆర్ ఏంటో చరిత్ర చెబుతుంది. ఆయన్ను ఎంత అణగదొక్కాలని చూస్తేఅంతకు రెట్టించిన వేగంతో పైకి లెస్తడు.. ఇది చరిత్ర చెబుతున్న నిజం....

## దిగొచ్చిన సన్ బర్న్

ఆల్ ఎట్ వన్ స్టాప్ అన్నట్టుగా మారింది. రాను రానూ క్రేజ్ రెట్టింపవుతూ వచ్చింది. విదేశాల్లో జరిగిన సన్ బర్న్ ఈవెంట్ ఎలా ఉన్నా.. ఇండియాలో జరిగిన ఈవెంట్తో సన్ బర్న్ రూపురేఖలు మారిపోయాయి. అసలే గోవా..! ఇష్టారాజ్య సంస్కృతి. డ్రగ్స్, అమ్మాయిలు, విదేశీ లిక్కర్, దేనికీ ఢోకా ఉండదు అక్కడ. ఇంకేం... రెచ్చిపోయారు ఈవెంట్ నిర్వాహకులు. బిగ్గెస్ట్ మ్యూజికల్ ఫెస్టివల్కి రిఫ్రెష్మెంట్ పేరుతో డ్రగ్స్, సెక్స్, న్యూడిటీ యాడ్ చేశారు. మరింత పాపులర్ అయ్యింది. ఈవెంట్ ఎంట్రీ పాసుల కోసం ఏడాది కాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఎంట్రీ పాసుల ధరలు కూడా లక్ష రూపాయలకు పైనే చేరింది. దీంతో.. బడాబాబులు మాత్రం వెళ్లడం స్టార్ట్ చేశారు. సెలబ్రిటీలకు కేరాఫ్ అడ్రస్గా మారింది. టాలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్, కోలీవుడ్.. ఇలా అన్ని రాష్ట్రాల సెలబ్రిటీలు.. తమ రాష్ట్రంలో దొరకని ప్రైవసీని గోవా సన్బర్న్లో వెతుక్కున్నారు.2007 నుంచి 2015 వరకు తిరుగులేకుండా జరిగిన సన్ బర్న్ఈవెంట్కి అడ్డంకులు ఎదురయ్యాయి. 2016లో గోవా ప్రభుత్వం సన్బర్న్ షోకి అనుమతులు రద్దు చేసింది. సన్ బర్న్ ఈవెంట్ జరగకూడదని ఆదేశాలు జారీ చేసింది. దీంతో 2016, 2017లో పూణె వేదికగా సన్బర్న్ జరిగింది. ఇక్కడా.. ఇదే ధోరణి. శివసేనతోపాటు కొన్ని రాజకీయ పార్టీలు అడ్డుకోవడంతో సన్బర్న్ ఇక్కడా నిలిచిపోయింది. గోవాలో ప్రభుత్వం మారడంతో 2019లో తిరిగి గోవాకు అడ్డా మార్చింది. అయితే.. 2017లో పూణెతో పాటు హైదరాబాద్లో కూడా సన్బర్న్ నిర్వహించారు.2017లో గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన సన్బర్న్ షోకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అప్పటికే వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అయిన సన్ బర్న్ షోకి అనుమతులు ఎలా ఇస్తారని కాంగ్రెస్ నాయకులు గచ్చిబౌలి స్టేడియం ఎదుట, సైబరాబాద్ సీపీ ఆఫీస్ ఎదుట ఆందోళనలు చేపట్టారు. ఇదే ఈవెంట్కి ఓ వ్యక్తి గన్తో రావడం పెద్ద కలకలం రేపింది. చెకింగ్ పాయింట్లో గుర్తించిన పోలీసులు.. తుపాకీతో పాటు తుపాకీ క్యారీ చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. 2019లో మాదాపూర్ నోవాటెల్ హోటల్లో ఏర్పాటు చేసిన సన్ బర్న్ ఈవెంట్లోనూ పెద్ద రచ్చ అయ్యింది. బీజేపీ, బజరంగ్దళ్, వీహెచ్పీ నేతలు హోటల్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. హోటల్పై రాళ్లు రువ్వారు. పెద్ద దుమారమే రేపింది.2022 నవంబర్లోనూ శంషాబాద్ జీఎంఆర్ అరేనాలో సన్ బర్న్ ఈవెంట్ జరిగింది. ఇక్కడా... ఇదే రచ్చ. కాంగ్రెస్ నేతలు అడ్డుకునేందుకు వెళ్లారు. ఈ ఈవెంట్లో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పెద్ద కలకలం సృష్టించింది. అయితే.. తాజాగా మరోసారి సన్ బర్న్ ఈవెంట్ పెద్ద దుమారం రేపుతోంది. సీఎం రేవంత్.. సన్ బర్న్ విషయంలో సీరియస్ అయ్యారు. ఎట్టి పరిస్థితుల్లో సన్ బర్న్ ఈవెంట్కు అనుమతులు ఇవ్వొద్దని ఆదేశించడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈవెంట్ నిర్వాహకుడు సుమంత్ని పిలిచి విచారించారు సైబరాబాద్ సీపీ.2007లో శైలేంద్ర సింగ్ స్టార్ట్ చేసిన సన్ బర్న్ రూపురేఖలే మారిపోయాయి. గోవా వెగటార్ బీచ్ వేదికా.. అరేబియా సముద్రం అంచున... అద్భుతమైన సూర్యాస్తమయ సమయంలో మ్యూజిక్ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేస్తుంటే ఆ మజానే వేరు. అలాంటి ఈవెంట్.. ఇప్పుడు అడ్డదారులు తొక్కింది. ఇప్పుడు సన్ బర్న్ అంటేనే... అశ్లీలం, సెక్స్, డ్రగ్స్, గంజాయి..!

## లోకసభ ఎన్నికల కోసం పక్కా ప్లాన్



జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26

తెలంగాణలో బీజేపీకి డబల్ డిజిట్ ఎంపీ సీట్లు వస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 28న బీజేపీ రాష్ట్ర స్థాయి సమావేశం ఉంటుందని తెలిపారు. నాంపల్లిలో బీజేపీ కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మేము ఆశించిన పలితాలు రాకపోయినా ఓట్ల శాతం పెరిగిందన్నారు. సీట్లు పెరిగాయన్నారు. 28వ తేదీ సమావేశానికి అమిత్ షా వస్తున్నారని ప్రకటించారు. మండల అధ్యక్షులు ఆపై స్థాయి నేతలు ఈమీటింగ్ కు హాజరు అవుతారన్నారు. 90 రోజుల ఆక్షన్ ప్లాన్ ఉందని అన్నారు. తెలంగాణలోని అన్నివర్గాల్లో బీజేపీకి, మోడీకి సానుకూల చర్చ జరుగుతుందన్నారు. ఎన్నికల కోసం మోడీకి ఓటు వేయడం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. అద్భుత మెజారిటీతో ఎవరు ఊహించని విధంగా మోడీ హ్యాట్రిక్ సాధించబోతున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి డబల్ డిజిట్ ఎంపీ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. 2019తో పోలిస్తే తేడా ఉంది తెలంగాణలోని ప్రతి ఇంట్లో మోడీ చర్చ జరుగుతుందని అన్నారు. శాసన సభ ఎన్నికలకు సంబంధించిన సమీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నామన్నారు. జనవరి నెలలో పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి పెడతామన్నారు. యువత బీజేపీ వైపు ఉందన్నారు. జనవరి 22 అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భాగస్వామ్యం కావాలని నిర్ణయించిందని కిషన్ రెడ్డి అన్నారులోక్సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేసేందుకు 28వ తేదీన కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్ కలాన్లో పార్లమెంట్ ఎన్నికలపై అమిత్ షా సమావేశం నిర్వహించనున్నారు. మండల అధ్యక్షుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు 1200 మందితో భేటీ కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అదే రోజు అసెంబ్లీలో బీజేపీ శాసనసభ పక్ష నేతను నిర్ణయించనున్నారు.తెలంగాణా రాష్ట్రంలో పది పార్లమెంట్ సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రూపొందిస్తోంది. గత లోక్సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచింది. ఇదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు

**జయభేరి, డిసెంబర్ 26 :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామంలోని శక్తి సాయి సదనాలై షిరిడి సాయి ద్వారకామయి ధ్యాన మందిర్ లో శ్రీ దత్తాత్రేయ జయంతి వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈవేడుకలు సాయిబాబా మందిర ఆలయ వ్యవస్థాపకులు పూజ్య సద్గురు శ్రీ సాయిరాజ్ బాబా గారి ఆధ్వర్యంలో ఈవేడుకలు కనుల పండుగ జరిగాయి. శ్రీ దత్త జయంతి సందర్భంగా సద్గురు శ్రీ సాయి రాజు బాబా మందిరంలో సాయిబాబా, శివాలయం, దత్తాత్రేయ స్వామి, విగ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సరస్వతి దేవి దుర్గామాత, శ్రీ లక్ష్మీదేవి అమ్మవారు, శ్రీ ఆంజనేయ స్వామి, నవగ్రహాలు, దూనికి బాబా స్వయంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు బాబా సందేశం ఇస్తూ సంకల్పం ఉంటే భగవంతుని అనుగ్రహం కచ్చితంగా ప్రాప్తిస్తుందని వివ





రించారు. రాబోయే ఏడాదిలో ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, విపరీతమైన వానలు సంభవించే అవకాశాలు ఉన్నాయని ఉన్నాయని హెచ్చరించారు. ఇలాంటి ఆపత్కరమైనటువంటి సంఘటనలను దైవ నామంతో వీటి నుంచి రక్షణ పొందవచ్చు అని బాబా వివరించారు. గురువు ఆశీస్సులతో భగవంతుని దర్శనమవుతుందని బాబాగారు సందేశం ఇచ్చారు. యాప్రాల్ కు చెందిన శ్యాంరావు భజన మండలి ఆధ్వర్యంలో సాయిబాబా, దత్తాత్రేయ స్వామి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా బాబా భక్తులను అనుగ్రహించి ఆశీర్వదించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థమై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ దత్త జయంతి వేడుకల్లో బాబా పూజ సద్గురు శ్రీ సాయి రాజ బాబా తో పాటు ఆయన శిష్య బృందం. భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి చేసి నగదును ఎత్తుకెళ్లిన దుండగులు

**జయభేరి, డిసెంబర్ 26 :**

అర్ధరాత్రి కత్తులతో బెదిరించి ఓ వ్యక్తి నుంచి నగదు అపహరించుకెళ్లారు దుండగులు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ సమీపంలో చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా రామారం గ్రామానికి చెందిన బకొల్ల దుర్గయ్య అనే వ్యక్తి తన వాహనంలో టమోటా లోడ్ తో బోయిన్ పల్లి మార్కెట్ కి వెళ్లి తిరుగుపయణమయ్యారు. ఈ క్రమంలో అర్ధరాత్రి శామిర్ పేట్ సమీపంలో పౌజీ దాబా వద్దకు రాగానే నలుగురు వ్యక్తులు 2 బైక్ లపై వచ్చి దుర్గయ్య వాహనాన్ని ఆపారు. అనంతరం వాహనంలో ఉన్న దుర్గయ్య పై దాడి చేసి అతని తమ్ముణ్ణి కత్తితో బెదిరించారు. దుర్గయ్య వద్ద ఉన్న 17000 రూపాయలను తీసుకొని అక్కడినుండి పరారయ్యారు. దుర్గయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామిర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో చోరీ

**జయభేరి, మేడ్చల్ :**

శామీర్ పెట్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. అమ్మవారిపై ఉన్న సుమారు 5 లక్షల విలువ చేసే వెండి కిరీటంతో పాటు వెండి తొడుగులు.. మూడు తులాల విలువచేసే బంగారు పుస్తెలు అమ్మవారి సంబంధించిన వెండి వస్తువులు అపహరించుకుపోయారు. ఆలయ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. మాస్కులు ధరించి గుడిలోకి ప్రవేశించిన దొంగల కదలికలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.

## నెల నుంచి విద్యుత్ లేదు

- స్థానికుల ఆందోళన..రాస్తారోకో

**జయభేరి, బాసర :**

నిర్మల్ జిల్లా బాసర లోని రవీంద్ర పూర్ (బసవేశ్వర కాలనీ ) కాలనీ వాసులు ఆందోళనకు దిగారు. సుమారు పదిహేను ఇండ్లతో పాటు నాయగావ్ రోడ్డు మార్గం లో ఉన్న పంట పొలాలకు గత నెల రోజుల నుండి విద్యుత్ సరఫరా నిలిచిందని,నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ బాసర విద్యుత్ ఉప కేంద్రం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్త పరచారు. ఇరవై సంవత్సరాల నుండి విద్యుత్ సరఫరా ఉందని రైల్వే ట్రాక్ కింద నుండి తమకు విద్యుత్ విద్యుత్ సౌకర్యం కల్పించారని, విద్యుత్ తీగకు మరమ్మత్తు వస్తే సరి చేయకుండా..! విరుద్ధంగా సప్లై ఇవ్వమని అధికారులు మాట దాట వేస్తున్నారని అన్నారు. తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని, రైల్వే ట్రాక్ అవతల గతంలో లాగే విద్యుత్ సరఫరా ను అందించాలని కోరారు.

## మాదాపూర్ ఎస్ ఐ ఎక్కడా

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26**

నగరంలోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ అదృశ్యం కావడం కలకలం రేపుతోంది. మాదాపూర్ ఎస్ఐ రాజేశ్వర్ రెడ్డి కనిపించడం లేదు. సోమవారం ఉదయం నుండి ఎస్ఐ కనిపించకుండా పోయాడు. క్రిస్మస్ బందోబస్తు అంటూ ఉదయం ఇంట్లో చెప్పి వెళ్ళాడు ఎస్ఐ. అంతలో ఏం జరిగిందో కానీ, మధ్యాహ్నం సమయంలో పిల్లలు నువ్వు జాగ్రత్త అంటూ భార్యకు మెసేజ్ చేశాడు ఎస్ఐ రాజేశ్వర్ రెడ్డి. ఇప్పటి వరకు ఫోన్ స్విచ్ ఆఫ్ ఉండడంతో ఎస్ఐ ఆచూకీ కోసం వెతుకుతున్నారు మాదాపూర్ పోలీసులు. ఉన్నత అధికారుల వేదింపులు తట్టుకోలేక వెళ్లి పోయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎస్ఐ రాజేశ్వర్ రెడ్డి 2014 కు చెందిన ఎస్ఐ అని సమాచారం.

## 28 న బీజేపీ రాష్ట్ర స్థాయి భేటీ

**జయభేరి, హైదరాబాద్**

పార్లమెంట్ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 28 న బీజేపీ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మేము ఆశించిన ఫలితాలు రాకపోయినా ఓట్ల శాతం పెరిగింది... సీట్లు పెరిగాయి. ఎల్లుండి సమావేశానికి అమిత్ షా వస్తున్నారు. మండల అధ్యక్షులు ఆ పై స్థాయి నేతలు ఈ మీటింగ్ కు హాజరు అవుతారు. 90 రోజుల ఆక్షన్ ప్లాన్ వుంటుంది. తెలంగాణ లోని అన్ని వర్గాల్లో బీజేపీ కి, మోడీ కి సానుకూల చర్చ జరుగుతుంది. ఎన్నికల కోసం. మోడీ కి ఓటు వేయడం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. అద్భుత మెజారిటీ తో ఎవరు ఊహించని విధంగా మోడీ హ్యాట్రిక్ సదించబోతున్నారు. తెలంగాణ లో బీజేపీ కి డబల్ డిజిట్ ఎంపి సీట్లు వస్తాయి. 2019 తో పోలిస్తే తేడా ఉంది... తెలంగాణ లోని ప్రతి ఇంట్లో మోడీ చర్చ జరుగుతుంది. శాసన సభ ఎన్నికల కు సంబంధించిన సమీక్షలు జరుగుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాము. జనవరి నెలలో పార్టీ సంస్థాగత బలోపేతం పై దృష్టి పెడతాము. యువత బీజేపీ వైపు ఉంది. జనవరి 22 అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం. ఈ కార్యక్రమం లో బీజేపీ భాగస్వామ్యం కావాలని నిర్ణయించిందని అన్నారు.

# జర్నలిస్టులకు ఆరు వారంటీలను అమలు చేయాలి

**జయభేరి, హైదరాబాద్ :**




టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం మల్లాపూర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశనికి ముఖ్యఅతిథిగా యు జె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మెజారిటీ కార్యవర్గ సభ్యుల ఆమోదం మేరకు జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, యూనియన్ ను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు, జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జి బాలరాజ్ గౌడ్, కార్యదర్శి డి. వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరికీ తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చేందుకు వెంటనే కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని జర్నలిస్టులందరికీ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నియోజక వర్గాల వారీగా త్వరలోనే శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించే మార్గాలపై చర్చించడంతో పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నీ కె.వి రంగారెడ్డి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ముందుకు సాగాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు నడుం బిగించిన ట్రాఫిక్ పోలీసులు

**జయభేరి, డిసెంబర్ 26 :**

మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ లోని మండల పరిషత్ కార్యాలయం వద్ద యూటర్న్ సమస్యకు చెక్ పెట్టారు ట్రాఫిక్ పోలీసులు. ఇంతకుముందు వాహనాలు యూటర్న్ తీసుకునే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు సంభవిస్తుండేవి. అయితే కొన్ని రోజుల క్రితం బారికేడ్లు ఏర్పాటు చేశారు ట్రాఫిక్ పోలీసులు.





అయినప్పటికీ కొంతమంది వాహనదారులు ఇనుప బారికేడ్లను జరుపుతూ వెళుతుండే వారు. కాగా ఈ సమస్య ను శాశ్వతంగా పరిష్కరించాలనే ఉదేశ్యంతో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,ఆధ్వర్యంలో బారికేడ్లను తొలగించి సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయించారు. దీంతో వాహన ప్రమాదాలు తగ్గుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సచ్చిదానందం, హెడ్ కానిస్టేబుల్ జీవన్ కుమార్, హోం గార్డ్ షానుర్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**జయభేరి, శామిర్ పేట్, డిసెంబర్ 26 :**

మద్యం మత్తులో ఉన్న ఓ వ్యక్తి ఇంట్లో పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం పోతాయిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దెయ్యాల అశోక్ కి మద్యం తాగే అలవాటు ఉంది. ఈ క్రమంలో రాత్రి మద్యం సేవించి అదే మత్తులో ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించారు. ఉదయం నిద్ర లేవగానే తనకు ఆరోగ్యం సహకరించడం లేదని భార్య శారద కి చెప్పడంతో ఆమె వెంటనే గాంధీ ఆస్పత్రి కి తీసుకువెళ్లింది. అక్కడ చికిత్స పొందుతూ అశోక్ మృతి చెందారు. అశోక్ భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామిర్ పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జయభేరి, డిసెంబర్ 26 :**

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ సమీపంలో చోటు చేసుకుంది.శామిర్ పేట్ లోని కట్ట మైసమ్మ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తిని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదం లో అతని తలకి గాయం కావడంతో ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మొదట శామిర్ పేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందారు. మృతుడు బ్ల్యాకలర్ షర్ట్, ప్యాంట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శామిర్ పేట్ పోలీసులు తెలిపారు.



## అయ్యప్ప దేవాలయము లో ప్రత్యేక పూజలు

**జయభేరి, ఉప్పల్ :**

నాచారం సావర్కర్ నగర్ లోని అయ్యప్ప దేవాలయము 16వ వార్షికోత్సవానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిఎస్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బండా శేఖర్ రెడ్డి, బారసా నాయకులు సాయి జన్ శేకర్, భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, రాజేష్ గౌడ్, శివ, విఠల్ యాదవ్, కొరపాక అంజి, మహేష్, నరసింహ, అర్జున్, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

రామంతపూర్ డివిజన్ కేసీఆర్ నగర్ లో ఎల్లమ్మ తల్లి టెంపుల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకుడు గంధం నాగేశ్వరరావు, గడ్డం రవి, రామంతపూర్ డివిజన్ BRS పార్టీ ప్రెసిడెంట్ ముస్తాక్, జహంగీర్, శ్రీకాంత్ గౌడ్ ,సూరం శంకర్, చాంద్ పాషా, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.






## జిమ్ వల్ల మానసిక ఒత్తిడిని జయించవచ్చు

**జయభేరి, ఉప్పల్ :**

రామంతపూర్ డివిజన్ క్రోమా వద్ద సిం లైన్ ఫిట్నెస్ జిమ్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిమ్ చేయడం వల్ల మానసిక ఒత్తిడిని జయించవచ్చు అని, శారీరకంగా దృఢంగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ BRS నాయకులు గంధం నాగేశ్వరరావు, గడ్డం రవి, రామంతపూర్ డివిజన్ పేరెంట్ ముస్తాక్, హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ Dr.BV చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి శ్యాంసుందర్, సూరం శంకర్ చాంద్, పాషా, నరేష్ లక్ష్మి, పవన్ తదితరులు జిమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.





నిమ్స్ సూపరిండెంట్ నిమ్మ సత్యనారాయణని మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రోగుల బాగోగులు గురించి చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బైరి నవీన్ గౌడ్, కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**

# కొవిడ్ స్ట్రెయిన్ అంత ప్రమాదకరమైనది కాదు

- **ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్**

**న్యూఢిల్లీ డిసెంబర్ 26 :**

కరోనా న్యూ స్ట్రెయిన్ (JN.1) వేగంగా విస్తరిస్తుండటంపై ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న కొవిడ్ స్ట్రెయిన్ అంత ప్రమాదకరం ఏమీ కాదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కరోనా బాధితుల కోసం ఆస్పత్రుల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. 'దేశంలో విస్తరిస్తున్న కొవిడ్ న్యూ స్ట్రెయిన్ ఒమిక్రాన్ రకం కరోనా వైరస్కు సబ్ వేరియంట్. ఇది రెండు రూపాల్లో ఉంది. ఈ రెండు రూపాలు కూడా ప్రమాదకరం కాదు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే తప్ప భయాందోళనలు సృష్టించకూడదు. కేసులు పెరుగుతుండటంతో ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహిస్తున్నాం' అని ఢిల్లీ ఆరోగ్య మంత్రి చెప్పారు.

# నల్ల సముద్రంపై ఉక్రెయిన్ దాడి.. రష్యా యుద్ధ నౌక ధ్వంసం

**మాస్కో డిసెంబర్ 26**

రష్యా, ఉక్రెయిన్ మధ్య వార్ నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే సోమవారం ఉక్రెయిన్ చేసిన దాడిలో.. నల్ల సముద్రంలో ఉన్న తమ నౌక డ్యామేజ్ అయినట్లు రష్యా ఒప్పుకున్నది. రష్యా ఆక్రమిత క్రిమియాలో ఉన్న ఫెడోసియా పోర్టు వద్ద ఈ ఘటన జరిగింది. అతి భారీ నౌక నోవోచెరకస్క్ పై ఉక్రెయిన్ విమానం మిస్సైళ్లతో అటాక్ చేసినట్లు రష్యా చెప్పింది. అయితే ఆ నౌకను ధ్వంసం చేసినట్లు ఇటీవల ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్న విషయం తెలిసిందే.దాడి వల్ల నౌకలో ఉన్న ఆరు బిల్డింగ్లు ధ్వంసం అయ్యాయని, తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలకు కొంత మందిని తీసుకెళ్లినట్లు క్రిమియా అధికారులు చెప్పారు.యుద్ధనౌక డ్యామేజ్ చేసిన తర్వాత రష్యా ప్రతీకార దాడికి పాల్పడింది. ఉక్రెయిన్కు చెందిన రెండు సుఖోయ్ 24 జెట్ విమానాలను రష్యా పేల్చివేసింది. ఆ జెట్లను నికోలేవ్ సిటీ వద్ద కూల్చినట్లు రష్యా తెలిపింది.

# రోడ్లపైనే చెత్త దిబ్బలు.. స్వచ్ఛ భారత్ లక్ష్యానికి తూట్లు

- **చెత్త నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.**
- **ప్రభుత్వానికి ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ డిసెంబర్ 26**

అంతర్జాతీయ అవార్డులు సాధించినట్లు ప్రకటించుకొన్న గత ప్రభుత్వం పారిశుధ్యం నిర్వహణలో పూర్తిగా విఫలమయిందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఒక ప్రకటనలో ఆరోపించింది . పరిసరాల అపరిశుభ్రత కారణంగా విలువడే దుర్గంధం గ్లోబల్ వార్మింగ్ కు కారణమవుతోందని పేర్కొన్నారు. విశ్వ నగరంగా పేర్కొంటున్న హైదరాబాద్ మహానగరంలో రోడ్ల వెంట చెత్త దిబ్బలుగా పేరుకుపోతున్నా జీహెచ్ఎంసీ అధికారుల ఉదాసీనత కొనసాగుతోందని, ఇది పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెడుతోందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు . అంతేగాక వర్షాలు పడ్డ ప్రతిసారి ఆయా చెత్త కుప్పలు లోతట్టు ప్రాంతాలకు చేరడంతో పేదవారు రోగాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటివద్దనే చెత్త సేకరణ విధానంలో జీ హెచ్ ఎం సీ పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. గతంలో ఉన్న చెత్త డబ్బాలు తొలగించిన అధికారులు రోడ్లపై చెత్త వేయకుండా ఆపడంలో, ప్రజలను చైతన్య పరచడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. దానివల్ల ఏ కొందరో రోడ్లపై వేసే చెత్త గాలికి, వానకు అనేక ఇబ్బందులు సృష్టిస్తోందని, తక్షణమే పారిశుధ్య నిర్వహణపై పారదర్శక విధానాన్ని, పటిష్టమైన ప్రణాళిక అమలు చేసి పర్యావరణాన్నికాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉస్మానియా ఆస్పత్రిలో కరోనా కారణంగా ఇద్దరు రోగులు మృతి



**హైదరాబాద్ డిసెంబర్ 26**

దేశ వ్యాప్తంగా కరోనా మళ్లీ అలజడి సృష్టిస్తోంది. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 116 కేసులు నమోదు కాగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో ప్రస్తుతం 4,170 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1 కేసులు 69కి చేరాయి. కాగా.. తెలంగాణలో సైతం కరోనా మహమ్మారి విస్తరిస్తోంది. హైదరాబాద్లోని ఉస్మానియా ఆస్పత్రిలో కరోనా కారణంగా ఇద్దరు రోగులు మృతి చెందారు. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉస్మానియా ఆస్పత్రిలోని ఎమర్జెన్సీలో చేరిన వ్యక్తి చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరాడు. అతను కూడా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. కాగా.. ఆ ఇద్దరు రోగులకు కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ అని తేలింది. ఇద్దరు రోగులు కూడా తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరినట్లు ఆస్పత్రి సుపరిండెంట్ నాగేంద్ర పేర్కొన్నారు.ప్రస్తుతం తెలంగాణలో 55, ఏపీలో 29 యాక్టివ్ కేసులు ఉన్నట్టు సమాచారం. కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో... దేశ వ్యాప్తంగా నైట్ కర్ఫ్యూ విధించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా.. ఉస్మానియా ఆసుపత్రిలో ఇద్దరు పీజీ డాక్టర్లు కూడా కరోనా బారిన పడినట్లు తేలింది.

# పూర్ణపర్లి ప్యాసింజర్ రైలులో పెద్ద ఎత్తున చెలరేగిన మంటలు

- **లగేజ్ కమ్ గ్యార్ వ్యాన్ కోచ్లో లగేజ్, ఫర్నీచర్ పూర్తిగా దగ్ధం**

**నాందేడ్ డిసెంబర్ 26**

ప్యాసింజర్ రైలులో ఒక్కసారిగా అగ్ని కీలలు ఎగిసిపడ్డాయి. లగేజ్ కమ్ గ్యార్ వ్యాన్ కోచ్లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రాంతానికి చేరుకునే లోపే బోగీలోని లగేజ్, ఫర్నీచర్ పూర్తిగా కాలిపోయాయి. అనంతరం దాదాపు అరగంటపాటు శ్రమించి ఫైర్ ఫైటర్స్ మంటలను ఆర్పేశారు. మహారాష్ట్రలోని నాందేడ్ రైల్వే స్టేషన్లో పూర్ణపర్లి ప్యాసింజర్ రైలులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్టేషన్ సిబ్బంది ద్వారా సమాచారం అందిన వెంటనే రైల్వే అధికారులు, రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పేశారు. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని రైల్వే అధికారులు తెలిపారు.

# యువతిని సజీవదహనం చేసిన మాజీ ప్రియుడు



**చెన్నై, డిసెంబర్ 26:**

చెన్నై సిరుసేరి సమీపం పొన్మార్ ప్రాంతంలో ఓ యువతిని గుర్తుతెలియని వ్యక్తి కాళ్లు, చేతులు కట్టేసి సజీవదహనం చేశారు. సమాచారం అందుకున్న తాళంపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని యువతి మృతదేహాన్ని పోస్టుమార్టానికి ఆసుపత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తులో మృతురాలు చెన్నై పెరుంగుడిలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న నందినిగా వెల్లడించారు. నిందితుడు మృతురాలి మాజీ ప్రియుడు వెట్రి మణిమారన్గా తెలిసింది. దీంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు.మదురైలోని హైస్కూల్ నుంచి నిందితుడు వెట్రిమారన్తో స్నేహంగా ఉండేవారు. వెట్రిమారన్ తిరువళ్లూరు జిల్లా మప్పేడులో నివాసం ఉంటుండగా, నందిని కన్నగి నగర్లోని అత్త ఇంట్లో ఉంటూ నుంగంబాక్కంలోని ఓ ప్రైవేట్ ఐటీ కంపెనీలో పనిచేస్తోంది. 2019లో వెట్రిమారన్ కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుని ఇంటి నుంచి బయటకు పంపించివేశారు. కొన్నాళ్ల క్రితం బెంగళూరు వెళ్లి అక్కడ ఉద్యోగం చేయడం ప్రారంభించాడు. డబ్బు ఆదా చేసిన తర్వాత, లింగ మార్పిడి ఆపరేషన్ కోసం చెన్నైకి వచ్చాడు. వెట్రి మణిమారన్ ట్రాన్స్జెండర్ అని తెలుసుకున్న నందిని రాహుల్ అనే యువకుడిని ప్రేమించడం మొదలు పెట్టింది.

రాహుల్ను వెట్రి మణిమారన్ కూడా ప్రేమిస్తున్నట్లు నందినికి తెలియడంతో అతన్ని మందలించింది. దీంతో ఆమెపై కోపం పెంచుకున్న మాజీ ప్రియుడు ఈ విషయమై గత 7 నెలలుగా ఆమెతో గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో నందినిని హతమార్చేందుకు వెట్రి మణిమారన్ ప్లాన్ చేశాడు. నందిని పుట్టినరోజు కావడంతో వెట్రిమారన్ నందినిని సంప్రదించి గొడవ వద్దని, పుట్టినరోజు కోసం సర్ ప్రైజ్ ప్లాన్ చేశానని, తాను చెప్పిన ప్రదేశానికి రావాలని కోరాడు. వీరిద్దరూ కలిసి సమీపంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లారు. సాయంత్రం 7.15 గంటల సమయంలో అతను ఆమెను పొన్మార్ రోడ్ సమీపంలోని ఖాళీ ప్లాట్కి తీసుకెళ్లాడు. బహుమతిని అందజేస్తాననే నెపంతో అతను ఆమె కళ్లకు గంతలు కట్టాడు. అనంతరం ఆమె చేతులు, కాళ్ళను గొలుసులతో కట్టేసి తాళాలతో బంధించాడు.

ఆమె చేతి మణికట్టు, చీలమండలను కోసి, ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు.ఆమె అరుపులు విన్న బాటసారులు సంఘటనా స్థలానికి చేరుకుని చూడగా తీవ్ర గాయాలై నేలపై పడి ఉంది. అంబులెన్స్కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. నందిని వారికి రాహుల్ ఫోన్ నంబర్ ఇవ్వగలిగింది. దానికి డయల్ చేసి వెట్రిమారన్ తనను చంపేందుకు యత్నించాడని తెల్పింది. అతను సంఘటనా స్థలానికి వచ్చి ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి పోలీసులకు సహాయం చేశాడు. తీవ్ర గాయాల పాలైన నందిని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల నుంచి సమాచారం అందుకున్న నందిని తొలత వెట్రిమారన్కు కాల్ చేశారు. కుటుంబ సభ్యులు కాకుండా నందిని చనువుగా ఉండేది వెట్రిమారన్తోనే అయితే వెట్రిమారన్ వారి ఫోన్ కాల్స్ కట్ చేయడం ప్రారంభించాడు. ఆ తర్వాత నందిని చనిపోయిందని ఓ పోలీసు తెలిపాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు వెట్రిమారన్ను అరెస్ట్ చేశారు. దర్యాప్తులో నిందితుడు నేరం అంగీకరించాడు.

# ప్రధాని పదవిపై ఆశ లేదు

**బీహార్, డిసెంబర్ 26**



లోక్ సభ ఎన్నికలే లక్ష్యంగా దేశంలో అన్ని పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఇండియా పేరుతో ఇప్పటికే కాంగ్రెస్ విపక్ష కూటమి ఏర్పాటు చేసుకుని ముందుకు సాగుతోంది. అయితే ఇక్కడ ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరు అన్న దానిపై ఇంకా అధికారికంగా స్పష్టత రాలేదు. అయితే ప్రధాన మంత్రి అభ్యర్థి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేని కొన్ని పార్టీలు ప్రతిపాధించినట్లు సమాచారం. దీనిపై బిహార్ ముఖ్యమంత్రి నితీష్కుమార్ తాజాగా స్పందించారు. మల్లిఖార్జున ఖర్గేని ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రతిపాదించడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అలాగే తనకు ప్రధాన మంత్రి పదవిపై ఎలాంటి ఆసక్తిలేనట్లు మొదట్లోనే తెలిపినట్లు స్పష్టం చేశారు. ఖర్గేని ప్రధాని పదవికి ఎంపిక చేస్తున్నారన్న విషయంలో తనకు ఎలాంటి కోపం లేదని మీడియాకు తెలిపారు. అయితే లోక్ సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను త్వరగా సిద్ధం చేయాలని సూచించారు. అలాగే ఏ పార్టీకి ఎన్ని సీట్లు ఇస్తారు అనే దానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. పాట్నాలో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా అన్ని పార్టీలను ఒక్కటి చేయడమే తన లక్ష్యం అని తెలిపారు. ఇండియా కూటమిలో అంతర్గత విభేదాలు, కుమ్ములాటలు ఉన్నాయన్న ప్రచారాన్ని తిప్పికొట్టారు. దివంగత నేత వాజ్ పేయిపై తనకు అపారమైన గౌరవం ఉందని ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఏ మతం వారు కూడా అసౌకర్యాలకు గురికాలేదన్నారు. త్వరలోనే ఇండియా కూటమిలో సీట్ల సర్దుబాటు ప్రక్రియ పూర్తవుతుందని తన భావనను వ్యక్తం చేశారు. అలాగే తనకు పదవులపై ఎలాంటి వ్యామోహం లేదని మరోసారి స్పష్టం చేశారు.

# రేపు హైదరాబాద్ కు అమిత్ షా

**హైదరాబాద్, డిసెంబర్ 26:**





తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గత ఎన్నికలతో పోల్చితే ఎక్కువ సీట్లు దక్కించుకోవడమే కాకుండా ఓటింగ్ శాతం కూడా మెరుగుపరుచుకుంది. అయితే ఇప్పుడు బీజేపీ అధిష్టానం త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల పై దృష్టి పెట్టింది. ఈ నేథ్యంలోనే ఈనెల 28న తెలంగాణ పర్యటనకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల పై అమిత్ షా రంగారెడ్డి జిల్లా కొంగర్ కలన్ లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుల స్థాయి నుంచి దాదాపు వెయ్యి మందికి పైగా నేతలు హాజరు కానున్నట్లు సమాచారం.ఈ సమావేశంలోనే లోక్ సభ ఎన్నికలపై తెలంగాణ బీజేపీ నేతలకు అమిత్ శా దిశా నిర్దేశం చేయనున్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసనసభాపక్ష నేత ను మాత్రం ఇంకా ఎన్నుకోలేదు. దీంతో ఈనెల 28న అమిత్ షా నేతృత్వంలోనే అసెంబ్లీ శాసనసభాపక్ష నేత ఎన్నికపై నిర్ణయం తీసుకోనున్నారు. అయితే తెలంగాణ లో ఈసారి కనీసం పది పార్లమెంట్ సీట్లను గెలుచుకోవాలని లక్ష్యం పెట్టుకుంది. గత 2019 పార్లమెంట్ ఎన్నికలో బీజేపీ నాలుగు స్థానాల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా అసెంబ్లీలో 8 సీట్లు గెలిచిన ఊపులో లోక్ సభ ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని బీజేపీ భావిస్తుంది.

తెలంగాణలో మొత్తం 17 లోక్సభ స్థానాలు ఉండగా, 2019లో బీజేపీ 4 స్థానాలను గెలుచుకుంది. భారత రాష్ట్ర సమితి (గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి) 9, కాంగ్రెస్ 3, ఆల్ ఇండియా మజ్లిస్ఇఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి.ఇప్పటికే బూత్ కమిటీల ఏర్పాటుకు బీజేపీ పావులు కదుపుతోందని, క్లస్టర్ల వారీగా కార్యకర్తలు ప్రచారం ప్రారంభించారని, డిస్ట్రిబ్యూటెడ్ లీడర్షిప్ విధానాన్ని అవలంబించారని ఈ పరిణామాల గురించి తెలిసిన బీజేపీ రాష్ట్ర నేత ఒకరు తెలిపారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఓటరు బేస్ పెంచుకోవడం, ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు బీజేపీ రెండో ప్రత్యర్థిగా ఉన్న మరో 19 స్థానాల్లో ఎక్కువ మంది కార్యకర్తలను మోహరించడం పార్టీ ముందున్న రెండు లక్ష్యాలని ఆయన చెప్పారు.2018లో 6.10 శాతంగా ఉన్న బీజేపీ ఓట్ల శాతం మొన్న నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 14.02 శాతానికి రెట్టింపు అయ్యాయి. కాంగ్రెస్ 39.40 శాతం ఓట్లను సాధించడంలో ముస్లిం ఓట్లు సహాయపడ్డాయని అవగతమవుతోంది. కాంగ్రెస్ 2018 ఎన్నికలతో పోలిస్తే 10% అదనంగా ఓట్లు సాధించింది. బీఆర్ఎస్కు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రభుత్వ వ్యతిరేక అంశం పనిచేసింది. ఇది దాని ఓట్ల శాతం 37.35 శాతానికి తగ్గడానికి దారితీసింది. 2018తో పోల్చితే దాదాపు 10% ఓట్లు కోల్పోయింది. ఉత్తర తెలంగాణలో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటింది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో విజయాలు నమోదు చేసింది. పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్ ఛార్జి పి.మురళీధర్ రావు మాట్లాడుతూ పార్టీ బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లో సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రధాన ప్రత్యర్థి అనే భావన వచ్చేలా జోరుగా ప్రచారం చేయాలని చూస్తున్నాం..' అని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే రేసులో ఉన్న బీజేపీ సీనియర్ నాయకుడు చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో నాయకత్వ మార్పును తోసిపుచ్చినప్పటికీ, స్థానిక నాయకులకు బాధ్యతలను వికేంద్రీకరించడం ద్వారా సహకార నాయకత్వ నమూనాను పార్టీ అమలు చేస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. పార్లమెంట్ ప్రవాస యోజనలో భాగంగా ప్రతి క్లస్టర్ కు ప్రధాన కార్యదర్శులను నియమించడంతో పాటు కేంద్ర నేతలు కీలక నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. ''చేపట్టిన అభివృద్ధి పనుల గురించి సరళమైన ప్రచారం జరుగుతుందని, 2024 ఎన్నికల్లో 25 శాతానికి పైగా ఓట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చుగ్ తెలిపారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి 20 శాతం ఓట్లు వచ్చాయి.అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో మద్దతు కూడగట్టుకునేందుకు మరింత సమయం ఇవ్వాలని, అందువల్ల ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ఎన్నికలకు రెండు వారాల ముందు బీజేపీ తన అభ్యర్థులను ప్రకటించినప్పటిలా కాకుండా, తమ అంతర్గత కమిటీ ఇప్పటికే 10 పార్లమెంటరీ నియోజకవర్గాలకు నాయకులను ఖరారు చేసిందని కిషన్ రెడ్డి చెప్పారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటం, బిఆర్ఎస్ తన ఎన్నికల యంత్రాంగాన్ని పునరుజ్జీవింపజేయాలని చూస్తున్న నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధమవడానికి తమకు తగినంత అవకాశం ఉందని బిజెపి భావిస్తోంది.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితితో పొత్తు పెట్టుకోవడం ద్వారా ఓబీసీలు, ఎస్సీల నుంచి ఎక్కువ ఓట్లు రాబట్టాలన్న బీజేపీ ఎత్తుగడ రాష్ట్ర ఎన్నికల్లో వారికి ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. బీసీ సీనియర్ నేతలు బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ తమ స్థానాలను నిలబెట్టుకోలేకపోయారు. ఈ కారణంగానే బీజేపీ ఇలాంటి పరిస్థితిని ముందుగానే పసిగట్టి లోక్ సభ ఎన్నికలకు ముందుగానే పనిచేయాలని తన క్యాడర్ పై ఒత్తిడి తెస్తోందని రాజకీయ విశ్లేషకుడు కోటేశ్వరరావు అన్నారు.

# భారీగా డ్రగ్స్...

**హైదరాబాద్, డిసెంబర్ 26:**

కొత్త సంవత్సర వేడుకలకు మరో వారం రోజుల సమయం మాత్రమే ఉండడంతో నగరంలోకి భారీగా మాదకద్రవ్యాల రాక మొదలైంది. తాజాగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు తెలంగాణలో భారీగా మత్తుపదార్థాలు పట్టుకున్నారు. రాష్ట్రంలో జోరుగా ఆల్ప్రా జోలం అనే డ్రగ్ విక్రయాలు జరుగుతున్నాయని తెలిసి నిఘా పెట్టారు. పరమేశ్వర కెమికల్స్ ఎండీ కిరణ్ కుమార్, లింగయ్య గౌడ్ అనే వ్యక్తుల నుంచి 70 కేజీల మత్తు పదార్థం స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ ముఠాలో గచ్చి బౌలికి చెందిన నరసింహ కీలక సూత్రధారిగా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీ నుండి 34 కేజీల మత్తు పదార్థాలను నరసింహ తీసుకొచ్చినట్లుగా గుర్తించారు. ఆల్ప్రా జోలం డ్రగ్ ను పలు ఫ్యాక్టరీల్లో తయారు చేస్తున్నట్లు గుర్తించారు. గత 25 ఏళ్లుగా డ్రగ్స్ ట్రాన్స్ పోర్ట్ లో నరసింహ గౌడ్ పని చేస్తున్నారు. ఆ పరిచయాలతోనే ఢిల్లీ నుంచి మెట్రో కొరియర్ సర్వీస్ లో మత్తు పదార్థాలు తరలించినట్లుగా పోలీసులు గుర్తించారు. వీటి కోసం హవాలా మార్గాన్ని ఎంచుకున్నారు.దీంతో తెలంగాణలో ఆల్ప్రా జోలం డ్రగ్ విక్రయాలపై ఇప్పటిదాకా మొత్తం 66 కేసులు నమోదు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఆల్ప్రా జోలం డ్రగ్ ఒక్కో గ్రాము 10 వేలకు అమ్మకాలు చేస్తున్నట్లుగా డ్రగ్స్ ముఠా చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటిదాకా రూ.3.14 కోట్లు విలువైన ఆల్ప్రా జోలంను DRI అధికారులు సీజ్ చేశారు.

# రాజేంద్రనగర్ లో రోడ్డు ప్రమాదం

**రంగారెడ్డి**

రాజేంద్రనగర్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. పివిఎన్నార్ ఎక్స్ప్రెస్ వే 245 వద్ద మోటర్ సైకిల్ ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. పొగమంచు కారణంగా వాహనాలుకనబడని నేపథ్యంలో ప్రమాదం జరిగింది. ఘటనలో మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందాడు

# లక్షకు కోటీస్తాం..

**అదిలాబాద్:**

లక్ష రూపాయలను కోటి రూపాయలుగా మారుస్తామంటు బురిడీ కొట్టిస్తు ఘరానా మోసానికి పాల్పడుతున్న ముఠాను ను ఇచ్చోడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వటర్ లు, చీరలు అమ్మే ముసుగులో జిల్లాలో కొన్ని చోట్ల గమధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముఠా మకాం వేసింది. అమాయకులే లక్ష్యంగా గ్రామాలలో జల్లెడ పట్టింది. సిరికొండ మండలం రాజంపేట్ గ్రామానికి చెందిన ఓ ఆదివాసి వ్యక్తికి లక్షలలో ఉన్న డబ్బులను రెట్టింపు చేసి కోట్లలో మారుస్తామని నమ్మబలికింది. బాధితుడు గంపెడాశలతో నిందితులకు 3 లక్షల రూపాయల నగదును ముట్టజెప్పాడు. బాధితుడి 3 లక్షల రూపాయల నగదును తీసుకునినిందితులు ఉడాయించారు. రోజులు గడుస్తున్న డబ్బులు తీసుకున్న వ్యక్తులు తిరిగి రాకపోవడంతో బాధితుడు పోలిసులను సంప్రదించాడు. కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం బృందాలుగా అన్వేషంచి నిందితులను పోలీసులు పట్టుకున్నారు. అత్యాశతో ఎవరినైనా నమ్మి నష్టపోవద్దని పోలిసులు సూచించారు.

# సగం ధరకే బంగారం



**కరీంనగర్, డిసెంబర్ 26 :**

రోజుకో రకంగా జనాలను మాయ చేసి మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు కేటుగాళ్లు. వారి ప్లాన్కు తగ్గట్టుగానే ఎప్పుడూ ఎవరో ఒకరు బకరా అవుతున్నారు. తాజాగా సగం ధరకే బంగారం ఇచ్చేస్తామంటూ వాట్సాప్లో మెసేజ్లు పంపిస్తూ ఓ బెంగళూరు గ్యాంగ్ బురిడీ కొట్టిస్తోంది. ఈ వ్యవహారం జగిత్యాలలో బయటపడింది. 82960 09383, 88670 24793 ఈ ఫోన్ నంబర్లు గుర్తుపెట్టుకోండి.. ఇల్లు కడుతుండగా బంగారం దొరికిందని, సగం రేటుకే దాన్ని ఇచ్చేస్తున్నామని అంటూ జనాలకు ఫోన్ చేసి వల వేస్తోంది బెంగళూరుకు చెందిన ఓ గ్యాంగ్. అందినకాడికి దోచుకునేందుకు పక్కా ప్లాన్ వేసిన ఆ గ్యాంగ్.. జనాన్ని నమ్మించేందుకు కొన్ని బంగారం ఫొటోలను వాట్సాప్లో కూడా పంపిస్తోంది.జగిత్యాల జిల్లా జాబితాపూర్, హబ్సీపూర్, కల్లెడ, అనంతారం, ధర్మారం, లక్ష్మీపూర్ గ్రామాలలో చాలామందికి ఇలా ఫోన్లు, మెసేజ్లు వచ్చాయట. డబ్బు తీసుకుని బెంగళూరుకు వస్తే బంగారం ఇచ్చేస్తామంటూ మాయమాటలు చెప్తున్నారు. ఇప్పుడా ప్రాంతంలో ఇదే హాట్ టాపిక్. అయితే, వారిని ఇక్కడికి రప్పించాలనే ఉద్దేశంతో కొందరు యువకులు హైదరాబాద్ వస్తే అక్కడే బంగారం కొనుక్కుంటామని చెప్పగా, లేదు.. కర్ణాటకే రావాలని పట్టుబడుతున్నారు గ్యాంగ్ సభ్యులు. జనాలు మోసపోకుండా, పోలీసులు వెంటనే ఆ గ్యాంగ్పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.10 నెలల క్రితం జగిత్యాలకు చెందిన ఓ వ్యక్తి ఇలాగే రూ. 9లక్షలు మోసపోయాడు. సగం రేటుకే బంగారం ఇస్తామని న్మమించడంతో పాటు వాట్సాప్లోనూ ఫొటోలు పంపించారు. వారి వలలో పడ్డ ఆ వ్యక్తి ఏపీ లోని కడప దాకా వెళ్లాడు. కర్ణాటక నుంచి వచ్చిన ఓ ఇద్దరు వ్యక్తులు ముందుగా ఓ తులం దాకా ఉన్న ఒరిజినల్ బంగారం బిల్ల ఇచ్చి నమ్మించారు. దాన్ని టెస్ట్ చేసి అసలైన బంగారమే అని తేలడంతో సదురు వ్యక్తి పూర్తిగా వారి బుట్టలో పడ్డాడు. ఇంకేముంది, వారు అడిగినట్టు తన దగ్గరున్న రూ. 9 లక్షలు ముట్టజెప్పాడు. తీరా ఇంటికొచ్చి చూస్తే అరకిలో నకిలీ బంగారాన్ని చేతిలో పెట్టారని తెలుసుకుని లబోదిబో అన్నాడు. ఇప్పుడూ సరిగ్గా అదే తరహా మోసానికి కేటుగాళ్లు ప్రయత్నిస్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మోసపోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# అలుముకున్న పొగమంచు

**హైదరాబాద్ :**

నగర శివారు ప్రాంతాలలో మంగవారం ఉదయం పొగమంచు అలుముకుంది. దట్టమైన పొగమంచు రహదారులను కమ్మేసింది. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముందు వెళుతున్న వాహనం కనిపించక డ్రైవర్లు ఇక్కట్లు పడ్డారు. ఫాగ్ లైట్స్ వేసినప్పటికీ రహదారి కనిపించని పరిస్థితి నెలకొంది. ఆహ్లాదకరమైన వాతావరణం ను మార్నింగ్ వాకర్స్ ఎంజాయ్ చేసారు. ఉదయం 8 దాటినా పొగమంచు వదలలేదు.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి


# సోలార్ మీటరింగ్ పై గృహాలకు 40 శాతం సబ్సిడీ

**జయభేరి, వరంగల్, డిసెంబర్ 26 :**

తెలంగాణలో సోలార్ విద్యుత్ వినియోగం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ రెడ్కో కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించింది. సోలార్ వినియోగం వల్ల కలిగే లాభాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై ప్రచారం చేపట్టింది. అసలు సోలార్ విద్యుత్ వినియోగం పెంచేందుకు గృహాలకు అందిస్తున్న సబ్సిడీ ఎంత? మహిళా సంఘాలకు ఏ విధమైన సబ్సిడీ అందచేస్తున్నారో తెలుసుకుందాం.సోలార్ రూఫ్ టాప్ నెట్ మీటరింగ్ పవర్ సిస్టమ్ ఏర్పాటుకు రెడ్కో వ్యక్తి గత గృహాలకు 40% సబ్సిడీ అందజేస్తుంది. దీని ద్వారా అధిక కరెంటు బిల్లుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే సోలార్ పవర్ సిస్టం ఏర్పాటు చేయాలంటే కనీసంగా 100 చదరపు అడుగుల రూఫ్ ఉండాలి. సోలార్ ఏర్పాటు చేస్తే నిర్వహణ ఇబ్బంది అవుతుందనే ప్రచారం ఉంది. కానీ రెడ్కో ద్వారా అందించే సోలార్ ప్యానల్స్ కు 25 సంవత్సరాలు, ఇన్వర్టర్ ఇతర వాటికి ఐదు సంవత్సరాల గ్యారెంటీ ఉంటుంది. దీనివల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు తెలిపారు. ఒకవేళ ఇబ్బందులు తలెత్తిన రెడ్కో సంస్థ ప్రతినిధులు వచ్చి పరిష్కరిస్తారు. పెరుగుతున్న విద్యుత్ ధరలతో ప్రజలు సోలార్ వ్యవస్థ పై దృష్టి సారిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో 2022 23 ఆర్థిక సంవత్సరంలో 801 కిలోవాట్ విద్యుత్ కు సంబంధించి 236 సోలార్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 202324 ఆర్థిక సంవత్సరంలో 378 కిలోవాట్లకు 99 యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తులు వచ్చాయి. భవనాల కప్పులు, భవనాలు చుట్టూ నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాలో సోలార్ రూఫ్ ఫోటో వోల్టాయిక్ విద్యుత్ ఉపకరణాలు ఏర్పాటు చేయొచ్చు. దీని ద్వారా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంది. ప్రతి వ్యక్తిగత గృహం, పారిశ్రామిక భవనం, వాణిజ్య భవనాలు లేదా ఇతర ఏ రకమైన భవనం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను అదే భవనం అవసరాల కోసం వాడుకోవచ్చు. లేదా ఒకవేళ మిగులు విద్యుత్ ఉన్నట్లైతే గ్రిడ్కు పంపవచ్చు. ఈ రకమైన ఉపకరణాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారులకు గ్రిడ్ కు అనుసంధానించడానికి అలాగే నెట్ మీటరింగ్ సౌకర్యానికి అనుమతినిస్తున్నాయి. గ్రిడ్ ఇంటరాక్టివ్ పై కప్పు లేదా చిన్న సోలార్ పవర్ ప్లాంట్ లో, సోలార్ ప్యానెల్ ద్వారా ఉత్పత్తి అయిన డీసీ శక్తి పవర్ కండిషనింగ్ యూనిట్ ద్వారా ఏసీ శక్తిగా మార్చి గ్రిడ్ కు అనుసంధానిస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్ ను పూర్తిగా ఉపయోగించుకుంటూ అధికంగా ఉన్న విద్యుత్ గ్రిడ్ లభ్యతను బట్టి గ్రిడ్కు అనుసంధానించవచ్చు. వాతావరణం మేఘవృత్తం అయినప్పుడు లేదా రాత్రి సమయాలలో సౌరశక్తి ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ సరిపోకపోతే ఈ గ్రిడ్ విద్యుత్ వాడుకోవచ్చు. గ్రిడ్ రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ నెట్ మీటరింగ్ విధానంలో పనిచేస్తుంది.



**రెడ్కో అందిస్తున్న సబ్సిడీ ఎంత?**

1 కిలోవాట్ విద్యుత్కు ప్రాజెక్టు ధర రూ.83,700 కాగా రూ.14,588 సబ్సిడీ అందచేస్తోంది. అయితే దరఖాస్తుకు జీఎస్టీ రూ.1180, నెట్ మీటరింగ్కు రూ.2950 వినియోగదారుడు చెల్లించాల్సి ఉంటుంది.

2 కిలోవాట్కు రూ.1,44,000 అయితే రూ.29,176 సబ్సిడీ లభించనుంది. అప్లికేషన్ జీఎస్టీ ధర కిలోవాట్ను బట్టి పెరుగుతుంది. నెట్మీటరింగ్ ఛార్జీలు మాత్రం 2,950 మాత్రమే ఉంటాయి.

3 కిలోవాట్కు రూ.2,06,400 కాగా.. సబ్సిడీ రూ. 43,764 అందజేస్తున్నారు.

డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఈఎంఐలో చెల్లించుకునే వెసులుబాటు కల్పించారు. కేవలం రూ.20,134 చెల్లిస్తే నెలవారీ వాయిదాలో మిగిలిన రుసుం చెల్లించుకోవచ్చు. టీఎస్ రెడ్కో ద్వారా డ్వాక్రా గ్రూప్ సభ్యులకు 40% సబ్సిడీపై సోలార్ రూఫ్ టాప్ నెట్ మీటరింగ్ పవర్ సిస్టంలను ఏర్పాటు చేస్తున్నారు. ఆసక్తి గల స్వయం సహాయక సభ్యులు టీఎస్ రెడ్కో కార్యాలయాన్ని లేదా డీఆర్డీఎ అధికారులని లేదా స్త్రీ నిధి అధికారులని సంప్రదించి దరఖాస్తు చేయొచ్చు. మహిళా సంఘాలకు 2 కిలోవాట్, 3 కిలోవాట్ వరకు సోలార్ విద్యుతు కనెక్షన్లు అందజేస్తున్నారు. ఉదాహరణకు 2 కిలోవాట్ సోలార్ సిస్టం అమర్చేందుకు రూ.29,176 సబ్సిడీ పోగా.. దరఖాస్తు రుసుం, నెట్ మీటర్ ఛార్జీలు అన్నికలిపి రూ. 1,20,134 అవుతుంది. అయితే ఇందులో లక్ష రూపాయలు స్త్రీ నిధి లేదా బ్యాంకు ద్వారా లింకేజ్ చేస్తారు. సభ్యురాలు తన వాటాగా కేవలం రూ.20,134 చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన రుసుం మూడేండ్లలో నెలకు రూ.2,243 ఈఎంఐలో చెల్లించుకోవచ్చు.

**తక్కువ ధరకే ఫ్యాన్లు, ఎల్ఈడీ ట్యూబ్ లైట్లు**

ఇంధన పొదుపులో భాగంగా మార్కెట్ రేటు కంటే తక్కువకే టీఎస్ రెడ్కో ద్వారా నాణ్యమైన, వారంటీతో ఫ్యాన్లు, ఎల్ఈడీ ట్యూబ్ లైట్లు, ఎల్ఈడీ బల్బులు అందిస్తున్నారు. వీటి ద్వారా తక్కువ విద్యుత్ వినియోగమై అధిక కరెంటు బిల్లుల నుంచి ఉపసమనం పొందవచ్చు. 28 వాట్ల బీఎల్డీసీ సీలింగ్ ఫ్యాన్ మార్కెట్ రేటు రూ.4040 కాగా.. రెడ్కో ఆధ్వర్యంలో రూ.2,540కే విక్రయిస్తున్నారు.

# ప్రభుత్వానికి కళ్లు చెవులు ప్రభుత్వ అధికారులే

- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ

**జయభేరి, వరంగల్, డిసెంబర్ 26**

ప్రభుత్వానికి కళ్లు, చెవులు ప్రభుత్వ అధికారులే. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణ చేపట్టాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొండా సురేఖ అన్నారు. మంగళవారం ప్రజాపాలన పై ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి రోజు రెండు షిఫ్టులలో ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ పట్టాలని అధికారులను ఆదేశించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి. ప్రతి మండలంలో అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకుకొని ప్రతి దరఖాస్తును స్వీకరించాలని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తు దారునికి 5 నిమిషాల నుంచి 10 నిమిషాల సమయం కేటాయించాలి.ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైందని, అధికారులు బాధ్యతాయితంగా పని చేయాలన్నారు. దరఖాస్తు దారునికి రూపాయి ఖర్చు లేకుండా చూడాలన్నారు. అలాగే తగినన్ని కౌంటర్లు, ఏర్పాటు చేసి రశీదు అందజేయాలన్నారు. అనంతరం ప్రతి దరకాస్తు వివరాలు కంప్యూటర్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ జా, వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున స్వామి, శ్రీ కేతమ్మ బాల్జా మేడలమ్మ దేవతల కళ్యాణ మహోత్సవం

**జయభేరి, మేడ్చల్, డిసెంబర్ 26**

మేడ్చల్ జిల్లా దమ్మాయి గుడా మున్సిపల్ లో మేడ్చల్ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్, గాలి సవిత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి,శ్రీ కేతమ్మ బాల్జా మేడలమ్మ దేవతల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్ రెడ్డి,మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి,రాష్ట్ర బీజేపీ యువమోర్చ అధ్యక్షులు బాను ప్రకాష్, మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కన్వీనర్ అర్కే శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగన్ గూడా ఉపసర్పంచ్ బుద్ది శ్రీనివాస్, అంకుశాపూర్ ఎంపీటీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శోబారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బోగారం MPTC సభ్యులు వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేర్యాల ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి, రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ అచ్చిని నర్సిహ్మ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విగ్నేష్, దమ్మాయిగూడ మాజి ఎంపీటీసీ దమ్మాయిగూడ 18TH వార్డు కౌన్సిలర్ రామారం శ్రీహరి గౌడ్,11వ.వార్డు కౌన్సిలర్ వెంకట రమణ,సైబరాబాధ్ ACP శ్రీనివాస్, దివ్యాన్స్ హిస్పిటల్ CEO వేణుగోపాల్, గౌరవం మాజీ సర్పంచ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రసాల నర్సింగ్ రావ్, పాతూరి ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజి రెడ్డి,రాష్ట్ర SC మోర్చా కార్య వర్గ సభ్యులు లక్ష్మన్,శేషాంక్ ఎంక్లేవ్ అసోసియేషన్ వారు స్థానిక బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గారితో పాటు కాలానివాసులు,మేడ్చల్ జిల్లా మరియు స్థానిక బీజేపీ నాయకులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్,మున్సిపల్ అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, పథధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్టం చెల్లిపులకు ప్లాన్

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండానే పంటల బీమా పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పంట బీమా పథకాన్ని రైతు యూనిట్గా అమలు చేసేందుకు వ్యవసాయశాఖ కసరత్తు చేస్తోందని, సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకొచ్చాక పంటల బీమా పథకంపై ఒక నిర్ణయానికి వస్తామని, వీలైతే వచ్చే వానకాలం నుంచే అమలు చేస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. అలాగే పంటల బీమా అమలులోకి వస్తే ప్రకృతి విపత్తులతో పంట నష్టం జరిగే రైతులకు ఆర్థికసాయం చేసేందుకు వీలుంటుందని, పంటల బీమాలో రైతులు కొంత ప్రీమియం భరిస్తే, ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో తన వాటాగా చెల్లించేందుకు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2016-17 రబీ నుంచి కేంద్రం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రారంభమైంది. 2019-20 వరకు ఈ పథకంలో తెలంగాణ రాష్ట్రంలో కొనసాగింది. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు దీనిని ఏర్పాటు చేశారు. ఇప్పుడు పంటల బీమాను అమలు చేసే కంపెనీలతో ఒప్పందం చేసుకుంటే ఆ ప్రకారం కంపెనీలు పంట నష్టం జరిగితే రైతులకు పరిహారం ఇవ్వాలని, దీంతో రైతులపై ఏమాత్రం ప్రీమియం భారం పడకుండా ప్రభుత్వమే అంతా చెల్లిస్తేనే ప్రయోజనం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే ఈ పథకం కంపెనీలనే బాగుపర్చుతుందన్న భావనతో రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఫసల్ బీమా నుంచి తప్పుకుందని స్పష్టం చేశారు.



అప్పటి నుంచి విపత్తులకు పంట నష్టపోయిన రైతులు ఆర్థిక సాయం అందే అవకాశమే లేకుండా పోయింది. ఇక 2020-21 వానాకాలం, యాసంగి సీజన్లు కలిపి 9 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 2021-22లోనూ 12 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కానీ రైతులకు ఒక్కపైసా నష్టపరిహారం అందలేదు. ఈ క్రమంలో పంట బీమా లేకపోవడంతో రైతుల కష్టాలు పడుతున్నారు. ఈ రెండేళ్లలో 21 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా ఇంతవరకూ బీమా అమలు కాకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇక ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలో వడగళ్లు, భారీ వర్షాల కారణంగా 10 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేశారు. చివరకు వ్యవసాయశాఖ 2.30 లక్షల ఎకరాల్లో నష్టం వాటిల్లినట్టు తేల్చింది. ఎకరాకు ప్రభుత్వం రూ.10 వేల చొప్పున రైతులకు రూ. 230 కోట్లు పరిహారంగా ప్రకటించింది. ఇక డిసెంబర్ మొదటివారంలో రాష్ట్రంలో తుపాను కారణంగా వివిధ రకాల పంటలకు దాదాపు 5 లక్షల ఎకరాల్లో నష్టం జరిగింది. ఫసల్ బీమాకు ప్రత్యామ్నాయంగా రాష్ట్రంలో ప్రత్యేకంగా ఒక పంటల బీమా పథకం ప్రవేశపెడితే ఎలా ఉంటుందన్న దానిపై గత ప్రభుత్వ హయాంలోనే కసరత్తు జరిగింది. గ్రామం యూనిట్గా కాకుండా రైతు యూనిట్గా దీనిని ప్రవేశపెట్టాలని అనుకున్నారు. కానీ అమలుకు నోచుకోలేదు. ఇప్పటికే రెండు మూడు రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలతో విసిగివేసారి బయటకు వచ్చి, సొంత పథకాలను రూపొందించుకున్నాయి. బెంగాల్ ప్రభుత్వం విజయవంతంగా సొంత పథకాన్ని అమలు చేస్తుంది. అక్కడ అధ్యయనం చేసి, ఆ ప్రకారం ముందుకు సాగాలని అధికారులు అనుకున్నప్పటికీ ఇంకా ఏదీ ముందుకుసాగకపోవడం రైతులకు ఆందోళన కలిగిస్తోంది.

# 28 నుంచి 6 గ్యారంటీ దరఖాస్తులు

**జయభేరి, నిజామాబాద్, డిసెంబర్ 26:**

ఆరు గ్యారెంటీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు సంబంధించి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ప్రజాపాలన పక్కడ్బందీగా అమలు చేసేందుకు ఉమ్మడి జిల్లాలకు మంత్రులను ఇంఛార్జిలుగా ఇప్పటికే సర్కారు నియమించిన విషయం తెలిసిందే.నిజామాబాద్ జిల్లాకు ఇంచార్జి మంత్రిగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నియమితులయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిజామాబాద్ కలెక్టరేట్లోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమావేశమై మంత్రి దిశానిర్దేశం చేయనున్నారు.ఈ సమావేశం నిర్వహణ కోసం నియోజకవర్గాల వారీగా ఆర్డీవోలను, మండల ప్రత్యేక అధికారులుగా జిల్లా అధికారులను, మున్సిపల్ వార్డు వారీగా అధికారులను నియమించారు. ఈ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తప్పక హాజరు కావలసిందిగా కలెక్టర్లు ఆదేశించారు.జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆయా గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత,




రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం 8 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు రెండు ధపాలుగా దరఖాస్తులు స్వీకరించనున్నారు.జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం దరఖాస్తుల స్వీకరణ కోసం ఒకరోజు ముందు ఆయా గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించనున్నారు.గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ, పట్టణ స్థాయిలో వార్డు ఆఫీసులలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.



# నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నా

- చదువుకు పేదరికం అడ్డుకాదు
- మంచి చదువుకు చదువుకొని మీ తల్లీతండ్రుల గొప్ప పేరును తీసుకు రావాలి
- పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**జయభేరి, ములుగు :**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పనుల పరిశీలించడానికి వెళ్తున్న పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కి హైదరాబాద్ మనికొండ కు చెందిన ప్రభుత్వ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు విహారాయాత్రకు వెళుతూ కనిపించారు. వారంతా జై సీతక్క సమ్మక్క సారక్క మన అక్క సీతక్క అని కేరింతలు వేస్తూ ఉండటం మంత్రి బస్సులోకి వెళ్లి విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా మంతరి మాట్లాడుతూ నేను పేద ఇంటి ఆడ బిడ్డను పేద కుటుంబంలో పుట్టిన నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవడం జరిగిందని పేదరికం చదువుకు అడ్డు కాదు మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి చదువులు చదువుకోవాలని విద్యార్థులకు సూచనలు చేశారు.

# ఓ వైపు కరోనా... మరో వైపు చలి

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26:**

తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. రాత్రి రాష్ట్రంలో 19 జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన జిల్లాల్లో 10 నుంచి 15 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్లో అత్యల్పంగా 6.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్లోని జైనథ్లో 7.5 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. హైదరాబాద్లో 10.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనే చలి తీవ్రత అధికంగా ఉంది. ఇక్కడి అన్ని జిల్లాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే మూడు రోజుల్లో చలి తీవ్రత అధికంగా ఉంటుందని తెలంగాణ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ రిపోర్టులో తేలింది. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ సమయంలో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.గడిచిన 24 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 10 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. మొత్తం 989 పరీక్షలు నిర్వహించగా 10 మందికి పాజిటివ్గా తేలిందిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ తెలిపింది. ఈ మేరకు తాజాగా హెల్త్ బులిటెన్ను విడుదల చేసింది. గడిచిన 24 గంటల్లో నమోదైన కేసుల్లో హైదరాబాద్లో 9, కరీంనగర్లో ఒక్క కేసు నమోదు అయింది. ఇక కోవిడ్ 19 నుంచి 24 గంటల వ్యవధిలో ఒకరు కోలుకోగా, మరో 55 మంది ఐసోలేషన్లో ఉన్నట్లు అధికారులు హెల్త్ బులిటెన్లో పేర్కొన్నారు. మరో 12 మంది రిపోర్టులు రావాల్సి ఉందని ఆరోగ్య శాఖ పేర్కొంది.ఇదిలా ఉంటే తెలంగాణలో కరోనా కేసులు పెరుగుతున్నా అధికారులు ఊరటనిచ్చే వార్తను తెలిపారు. రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్నా.. జేఎన్ 1 సబ్వేరియంట్ కేసులు నమోదు కాలేదని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ రవీంద్ర నాయక్ తెలిపారు. ప్రజలు ఎవరూ భయపడాల్సిన పనిలేదన్నారు. అయితే అప్రమత్తంగా మాత్రం ఉండాలని సూచించారు. పెరుగుతున్న జ్వరం, జలుబు, దగ్గు కేసులతో జాగ్రత్తగా ఉండాల్సి అవసరం ఉందన్నారు.

# జనవరి 1న సెలవు ప్రకటించిన ప్రభుత్వం

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26**

న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవడానికి తెలంగాణ రాష్ట్ర సర్కార్ గుడ్న్యూస్ చెప్పింది. డిసెంబర్ 31 రాత్రి 1 గంట వరకు ఈ సెలబ్రేషన్స్ జరుపుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 రాత్రి ఒంటి గంట వరకు పబ్బు, క్లబ్బు, బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు తెరచుకునేందుకు అనుమతి ఇచ్చింది. అయితే అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంచిత సంఘటనలకు పాల్పడకూడదంటూ సూచనలు జారీ చేశారు.జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ సర్కార్ పాఠశాలలకు సెలవు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జనవరి 1వ తేదీని సాధారణ సెలవుగా ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి ప్రత్యామ్నాయంగా ఫిబ్రవరి రెండవ శనివారం సెలవును రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతన సంవత్సర వేడుకల కోసం పార్టీలు నిర్వహించేవారు, పబ్బు, క్లబ్బు, ఇతర పార్టీల నిర్వాహకులకు హైదరాబాద్ పోలీసులు పలు సూచనలు ఇచ్చారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్లు తెలిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.తెలంగాణలో కొత్త సంవత్సరం సందర్భంగా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద బ్యాంకులకు సెలవు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జనవరి 1వ తేదీన సెలవు కాకుండా, జనవరిలో మరో మూడు సెలవులను కూడా రాష్ట్ర సర్కార్ ప్రకటించింది. వీటన్నింటినీ సాధారణ సెలవుల్లో జాబితా చేశారు.

# నమస్తే వరల్డ్ బ్రాండ్ ను టాయ్స్ ను మార్కెట్ లో విడుదల

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 25**

మంచు మనోజ్, భూమా మౌనిక మంచు నమస్తే వరల్డ్ బ్రాండ్ తో చిన్నారుల బొమ్మలు కార్టూన్, యానిమేషన్ రూపంలో తీసుకువచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్ థియేటర్ లో నమస్తే వరల్డ్ బ్రాండ్ టాయ్స్ pop up store ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నమస్తే వరల్డ్ సీఈవో భూమా మౌనిక మంచు మాట్లాడుతూ.. పిల్లల కోసం వచ్చిన ఆలోచన నమస్తే వరల్డ్ తో ముందుకు వచ్చింది... దినికి పూర్తి సహకారం అందించిన నా భర్త మంచు మనోజ్ అందించిన స్ఫూర్తితోనే ముందుకు వేళ్ళానని... నమస్తే వరల్డ్ సీఈవో భూమ మౌనిక తెలిపారు. భారతీయ హస్తకళ నైపుణ్యం, మహిళా సాధికారత మరియు స్కిల్ డెవలప్మెంట్ తో నమస్తే వరల్డ్ ద్వారా ఉపాది కల్పించి.. దేశ ప్రతిభను ప్రపంచ స్థాయికి తీసుకువేళ్తామని భూమా మౌనిక మంచి స్పష్టం చేశారు. ఈ నమస్తే వరల్డ్ స్టార్టప్ కు సహకరించిన రిలైన్స్ సంస్థకు ప్రత్యేక దన్యావాదలు తెలిపారు. నమస్తే వరల్డ్ పూర్తి స్థాయిలో కృషి చేసిన అందరికి అభివాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐవో మంచు మనోజ్ మాట్లాడుతూ.. మన ఇప్పటి వరకు విదేశాలకు చెందిన కల్చర్ ను అలవాటు చేసుకున్నామని.. ఇప్పుడు ఇండియన్ కల్చర్ ను ప్రమోట్ చేసేందుకు తనవంతుగా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. మన దేశంలో గొప్పే సంస్కృతి ఉందని.. ఒక్కో కథ ఉందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, కళలను వెలికి తీసేందుకు ఇది చక్కటి ఫ్లాట్ ఫాంగా నిలుస్తుందన్నారు. తనకు చిన్నప్పటి నుండి బొమ్మలు వేయడం అలవాటైందని.. ఇద్దరం కలిసి నమస్తే వరల్డ్ బ్రాండ్ పేరుతో ముందుకు వస్తున్నామన్నారు. సినిమాల్లో ఆదరించినట్లుగానే... ఈ కొత్త బిజినెస్ లో ఆదరించాలని కోరారు.



## ట్రెండింగ్‌లో అనన్య పాండే బీటీఎస్ స్టిల్స్

బాలీవుడ్ బ్యూటీ అనన్యపాండే కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం Kho Gaye Hum Kahan. డిసెంబర్ 26న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో అహనా పాత్రలో నటించింది అనన్యపాండే. స్ట్రీమింగ్ సందర్భంగా అనన్యపాండేకు సంబంధించిన బీటీఎస్ స్టిల్స్ కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. బీటీఎస్ స్టిల్స్‌లో క్యూట్‌గా, హాట్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ.. స్టన్నింగ్ లుక్‌తో అదరగొట్టేస్తుంది అనన్యపాండే. మరోవైపు ఇటీవలే ముంబై పోలీసులు ఏర్పాటు చేసిన ఉమంగ్ 2023 ఈవెంట్‌లో ఎరుపురంగు చీరలో హొయలు పోతూ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఇప్పటికే అనన్యపాండే మూవీ ప్రమోషనల్ ఈవెంట్‌లో షార్ట్ డ్రెస్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్న విజువల్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రపంచంలో విహరించే ముగ్గురు స్నేహితుల మధ్య సాగే స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్దాంత్ చతుర్వేది, ఆదర్శ్ గౌరవ్, అనన్య పాండే లీడ్ రోల్స్ లో నటించారు. డెబ్యూ డైరెక్టర్ అర్జున్ వరైన్ సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఇమాద్, అహానా, నీల్ మధ్య సాగే ప్రయాణం, రిలేషన్‌షిప్, భావోద్వేగాలతో సాగనుంది. ఈ మూవీని టైగర్ బేబి, రీమా కగ్టి, జోయా అఖ్తర్‌తో కలిసి ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఫర్హాన్ అఖ్తర్ తెరకెక్కిస్తున్నారు. అనన్యపాండే ప్రస్తుతం హిందీలో రెండు ప్రాజెక్టులు చేస్తుండగా.. వీటిలో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ దశలో.. మరొకటి చిత్రీకరణ దశలో ఉంది.



## నా రియల్‌లైఫ్‌కు దగ్గరగా ఉంటుంది

'బబుల్‌గమ్' చిత్రం ద్వారా తెలుగులో కథానాయికగా అరంగేట్రం చేస్తున్నది మానస చౌదరి. రోషన్ కనకాల హీరోగా రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మానస చౌదరి మాట్లాడుతూ 'మోడలింగ్ రంగం ద్వారా నేను సినిమాల్లోకి ప్రవేశించాను. సినిమాల్లోకి వెళ్తానని చెప్పగానే మా ఫ్యామిలీ ఎంతగానో సపోర్ట్ చేశారు. 'బబుల్‌గమ్' కథ చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. ఈ సినిమాలో నేను జాన్వి అనే పాత్రలో కనిపిస్తా. తను ఫ్యాషన్ డిజైనర్. నా నిజ జీవితానికి కాస్త దగ్గరగా ఉండే పాత్ర ఇది. అందుకే ఫోటోషూట్ జరిగినప్పుడు నా లైఫ్‌కు సంబంధించిన కొన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కథలో బలమైన భావోద్వేగాలుంటాయి. తొలి చిత్రంలోనే అభినయానికి ఆస్కారం ఉన్న పాత్ర దక్కడం ఆనందంగా ఉంది. రోషన్ మంచి కోస్టార్. అతని ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నా. ప్రమోషన్స్ కోసం కాలేజీలకు వెళ్లినప్పుడు స్టూడెంట్ మా టీమ్‌ను చాలా గొప్పగా రిసీవ్ చేసుకున్నారు. నటిగా అన్ని జోనర్స్‌లో నటించాలనుంది. ఇప్పుడే ప్రయాణాన్ని ఆరంభించాను కాబట్టి.. కథల ఎంపికలో ఎలాంటి నిబంధనలు విధించుకోలేదు' అని చెప్పింది.

## డంకీ 5డేస్ కలెక్షన్లు ఎంతో తెలుసా..?

జీరో సినిమాతో లాంగ్ గ్యాప్ తీసుకున్న బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ పఠాన్ సినిమాతో ట్రాక్‌పై వచ్చేశాడు. ఈ మూవీ తర్వాత బాక్సాఫీస్‌పై దండయాత్ర కొనసాగిస్తూనే ఉన్నాడు. పఠాన్, జవాన్ సినిమాలతో తన స్టామినా ఏంటో మరోసారి చూపించిన కింగ్ ఖాన్ ఇప్పుడు డంకీ సినిమాతో కలెక్షన్ల సునామి సృష్టిస్తూ.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. రాజ్ కుమార్ హిరానీ డైరెక్ట్ చేసిన డంకీ ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 22న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. రిలీజైన ఫస్ట్ డే నుంచి సూపర్ హిట్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తాజాగా డంకీ 5 రోజుల కలెక్షన్ల వివరాలు బయటకు వచ్చాయి. వరల్డ్ వైడ్‌గా డంకీ కేవలం 5 రోజుల్లోనే రూ.256.4 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారుతోంది. షారుఖ్ ఖాన్ ఖాతాలో డంకీ రూపంలో మరో బ్లాక్ బస్టర్ హిట్టు పడ్డట్టేనని తాజా వసూళ్లు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో షారుఖ్‌ఖాన్ మేనియా ఎలా ఉండబోతుందో చూడాలంటున్నారు మూవీ లవర్స్. డంకీ నుంచి Dunki Drop 1, Dunki Drop 2 , Dunki Drop 3, Dunki Drop 4, Dunki Drop 5, Dunki Drop 6 రూపంలో ఒక్కో అప్‌డేట్‌ను షేర్ చేస్తూ.. షారుఖ్ ఖాన్ టీం చేసిన ప్రమోషనల్ ప్లాన్ బాగా కలిసొచ్చిందని తాజా వసూళ్లతో అర్థమవుతోంది. ఈ చిత్రాన్ని రాజ్‌కుమార్ హిరానీ ఫిలిమ్స్, రెడ్ ఛిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, జియో స్టూడియో బ్యానర్లపై రాజ్‌కుమార్ హిరానీ, గౌరీఖాన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీలో తాప్సీ పన్ను ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. బొమన్ ఇరానీ, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనిల్ గ్రోవర్ కీ రోల్స్ పోషించారు.



## సుజిత్ ప్రపంచాన్ని ఊహించలేరు.. పవన్ కల్యాణ్ ఓజీపై శ్రియారెడ్డి కామెంట్స్

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమాల్లో ఒకటి ఓజీ. సాహో ఫేం సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఓజీ నుంచి మేకర్స్ HUNGRYCHEETAH అంటూ లాంఛ్ చేసిన గ్లింప్స్ వీడియో నెట్టింటిని షేక్ చేస్తూ టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. పవన్ కల్యాణ్ ఓజీలో ఓవైపు వారియర్‌గా.. మరోవైపు స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ అభిమానులకు ఫుల్ మీల్స్ అందించేందుకు రెడీ అవుతున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ మూవీలో పాపులర్ నటి శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుందని తెలిసిందే. తాజాగా ఓజీ ఎలా ఉండబోతుందో తెలియజేస్తూ శ్రియా రెడ్డి చేసిన కామెంట్స్ మూవీ లవర్స్‌లో ఫుల్ జోష్ నింపుతున్నాయి. సుజిత్ ప్రేక్షకుల కోసం ఏం రెడీ చేస్తున్నాడో మీరు ఎవరూ ఊహించలేరు. ఓజీ ప్రపంచంలో ఎలాంటి బలమైన పాత్రలను సృష్టిస్తున్నాడో మీరస్సలు ఊహించలేరు. ఓజీలో వచ్చే ఓ ప్రత్యేకమైన సీన్ మీ మైండ్ బ్లాంక్ అవడం గ్యారంటీ. సుజిత్ ఓజీ చిత్రంలో 50 శాతం యాక్షన్, 50 శాతం ఎమోషన్స్ ఉండేలా పాత్రలను డిజైన్ చేశాడని, ఓజీ ప్రపంచాన్ని మీరెవరూ ఊహించలేరంటూ చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓజీ చిత్రానికి రవి కే చంద్రన్ సినిమాటోగ్రాఫర్ కాగా.. ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్. మరోవైపు హరీష్ శంకర్ దర్శకత్వంలో నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ గ్లింప్స్ వీడియో కూడా నెట్టింట్లో సందడి చేస్తున్న విషయం తెలిసిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com